

ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పోచమ్మమైదాన్ చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.



# న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్



సంపుటి : 19 | సంచిక : 63 | వెల : 4 | శనివారం 15 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు

## ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ

**అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం**
**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**
**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**



**వాషింగ్టన్,ఫిబ్రవరి14:** అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి.
ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది.

### సమగ్ర తెలంగాణ ఉద్యమం

# చరిత్ర రావాలి

## దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవి హాల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమం పై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఉద్య మంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా.. ఒక కుటుంబమే పాల్గొన్నట్టు వక్రీకరించారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు.

### కులగణన పేరుతో కాంగ్రెస్

# కుటిల రాజకీయాలు

## మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధిం చారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది.

### కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

# తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు..



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభు త్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేప ట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తు న్న వ్యాపారులపై కొరడా ఝుళిపిం చారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవ డంతో అధి కారులు చర్యలు తీసుకుంటున్నారు. అధి కారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరా బాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నా నగర్‌లో చికెన్ షాపుల్లో అధి కారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమా రుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గుర య్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలి ంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కను క్కొన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నా యంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు.

# రైతులకు కేంద్రం శుభవార్త

## 19వ విడత కిసాన్ నిధుల విడుదల



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరా రు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మో డీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు.

### యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై

# కీలక నిర్ణయం

## విద్యాశాఖకు సీఎం ఆదేశాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి14:**యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మే రకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదే శాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్య మం( తి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియో జకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షి యల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

## గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజ మెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమశ్షిణ కలిగిన ముఖ్య మంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కుల గణన.. నా కోసం, నా పదవి కోసం చేయ లేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గు ర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబి తాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

## నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు.

# బిజెపిలోఇమడలేక పోతున్నా

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు.'2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి



**సంగారెడ్డి,ఫిబ్రవరి14:** తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శిం చారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు ఏర్పాటుచేసిన రెవెన్యూ అధికారులు

### ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం తాసిల్దార్ పర్వీన్ షేక్

**హత్నూర మండల్ న్యూస్ 9 తెలుగు దినపత్రిక ఫిబ్రవరి 14** హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామ శివారిలో 336 నెంబర్ ని కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలవడంతో హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్. బుధవారం ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించారు. స్పందించిన రెవెన్యూ యంత్రాంగం పరిశీలించిన అనంతరం ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు ఆమె దృష్టికి రావడంతో రెవెన్యూ సిబ్బందికి సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని తహసిల్దార్ పర్వీన్ షేక్, సిబ్బందిని ఆదేశాల జారీ చేశారు, తహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది కలిసి , శుక్రవారం అట్టి భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు కు సహకరించిన కాసాల గ్రామ పంచాయతీ సిబ్బంది. సహకరించారని పేర్కొన్నారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని



హెచ్చరించారు, కొందరు కాసాల గ్రామంలో 336 సర్వే నెంబర్లు సుమారు 5 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్లు తెలిపారు, అట్టి భూమిలో ఎవరు వెళ్లిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు, మండల పరిధిలోని ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకురావాలని అన్నారు,

# కాలినడకన వెంకన్న ఆలయానికి తరలివెళ్తున్న భక్తులకు టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ పంపిణీ



**రావులపాలెం** రావులపాలెం, కాలినడకన వెంకన్న ఆలయానికి తరలివెళ్తున్న భక్తులకు టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో అల్పా హారం పంపిణీ వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆల యానికి కాలినడకన నడిచి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శుక్రవారం నాడు ట్రస్ట్ వెహికల్ ద్వారా టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అల్పాహారం మజ్జిగను అందుజేశారు

# కొండపర్వ శివాలయంలో ఈ నెల 26 వ తేదీన సినీ సంగీత కార్యక్రమం

### శ్రీ కమలాకర స్వర రాగ మధుర భక్తి గీతాల కార్యక్రమం

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజక వర్గ విస్సన్నపేట మండల కొండపర్వ శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో విశిష్ట ప్రఖ్యాతి గాంచిన సినీ గాయకుల బృందంచే ప్రముఖ పాత్రికేయులు మేడా కమలాకర్,మేడా రాజశేఖర్ ల సారథ్యంలో (శ్రీ కమలాకర స్వర రాగ మధుర భక్తి గీతాలు)ఈ కార్యక్రమం విజయవాడ ఆశీష్ ఈవెంట్స్ స్టూడియోస్ వారి బ్యానరులో అందిస్తున్న సినీ ప్రొఫిషనల్ సింగర్స్ అయిన గాయనీ గాయకుల బృందం రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ఉర్రూతలూగించే మధుర గీతాలతో కచ్చేరీలు(ఈవెంట్స్)చేస్తూ ఈ రోజు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ సుమధుర గాయని శ్రీమతి సత్యస్వాతి ఆరాధ్యుల నేతృత్వంలో శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి (మల్లయ్య స్వామి) వారి దేవస్థానం సన్నిధిలో శివరాత్రి



పర్వదినాన్ని పురస్కరించుకొని కమలాకర స్వర రాగ భక్తి బృందంచే శివరాత్రి పండుగ రోజు 26 వ తేదీ ఉదయం 11 గ ల నుండి సాయంత్రం 6 గ ల వరకు భక్తి పారవశ్యంలో ముంచెత్తే గీతాలాపనతో సుమధుర పాటల కార్యక్రమం గలదు.కావునా యావన్మండి విచ్చేసి భక్తిరస గీతాలు విని ఆ పరమశివుని మోక్షా కటాక్షాలు పొందాలని కోరుకుంటున్నాము 7 గంటలకు పైగా నిర్విరామంగా సాగే ఈ కార్యక్రమంలో కేరళ,మద్రాస్,హైదారాబాద్, విజయవాడ నుండి సినీ ప్రొఫిషనల్ సింగర్స్ తమ స్వర మాధుర్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తూ మంత్ర ముగ్ధులను చేసే అతిరథ మహారథులు మన ముందుకు వచ్చి అందించే సంగీతాన్ని వారి గళంలో వినిపించే స్వర మాధుర్య రీతిలో భక్తులను పరవశింప చేస్తారు.ఈ కార్యక్రమానికి అద్భుతమైన ట్రాక్స్ స్వరపరచి అందిస్తున్న వారు(సరిగమ) ల అపర సాధ్వీకులు సూర్య ఆరాధ్యుల విజయవాడ వారు అందించటం జరుగుతుంది ఇలాంటి మహత్తర కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో నిర్వహించానికి వస్తున్న గాయకుల బృందం నిర్వహించే కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని కార్యక్రమ నిర్వాహకులు కమలాకర్ తెలియచేసారు.

# నాకాబంది

### సీఐ విజయ్ కుమార్ తదితర సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 14** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రాంతంలో స్థానిక పోలీసులు నాకాబంది నిర్వహించారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలతో పాటు ఆయా కిరాణా షాపుల్లో కూడా సోదాలు చేస్తున్నారు. స్థానిక సీఐ విజయ్ కుమార్, మహిళా ఎస్సై సుశీల అదనంగా సిబ్బంది పెద్ద ఎత్తున ఇక్కడికి చేరుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. కోర్టు వెనుక భాగంలో గోల్డెన్ పార్క్, సీఎస్కే, శ్రీనివాస కాలనీ అంబేద్కర్ కాలనీ



తదితర ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులపై పోలీసులు చాకచక్యంగా సోదాలు నిర్వహిస్తున్నారు.

# హాజిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 14** ఫరూఖ్ నగర్ మండలంలోని హాజీపల్లీ గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు 15.00 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు మరియు 15 మరియు 5.00 లక్షల తో మహిళా సమాఖ్య భవనం రిపేర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, ఏఈ గోపాల్, గ్రామ పెద్దలు సింగారం సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, మహిళా సం ఘాల సభ్యులు స్వాతి,చంద్రకళ సింగారం సరళ , అరుణ, సింగారం రాజమణి ,అఖిల, ఎస్.వాణి, కే.నికిత ,ఎస్. లావణ్య, లావణ్య, ఈ సరస్వతి, ఎస్. మౌనిక, సంధ్య, భాగ్యలక్ష్మి, మాంగల్య, రాధా,అఖిల, కాంగ్రెస్ నాయకులు సింగారం రాజు, సదుల బాబు, నవీన్ సదుల రామప్ప, విష్ణు, గ్రామ పెద్దలు మల్లయ్య, చించెట్టి కుమార్, చించెట్టి చెన్నయ్య, శేఖర్, సత్యం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కుటుంబ భారం మోస్తూ పోరాటం చేస్తున్న దీపికకు సహాయం

### దీపికకు ఉచితంగా కుట్టు మిషన్ అందజేసిన విష్ణు సహస్ర నామా పారాయణ అధ్యక్షుడు స్వరాజ్ బాబు

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 14** ఇటీవల తండ్రిని కోల్పోయిన పద్మశాలికి చెందిన కోట దీపిక (తండ్రి కీ. శే. కోట బాబయ్య) కుటుంబ భారం తనపై వేసుకుని ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తనకున్న సమయంలో కుట్టు మిషన్ కుడుతూ తన చెల్లి, తమ్ముళ్లను చదివించుకుంటూ తన తల్లిని పోసిస్తూ కష్టపడి కుటుంబ జీవితాన్ని కొనసాగిస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ అధ్యక్షులు స్వరాజ్ బాబు గారు ఆమెను ప్రోత్సహిస్తూ శుక్రవారం నెహ్రూనగర్ హనుమాన్ దేవాలయంలో విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ ఏర్పాటు చేసుకున్న సమావేశంలో కొత్త కుట్టు మిషన్‌ను బహుకరించారు. దీని ద్వారా ఆమె జీవనోపాధిని మరింత స్థిరంగా చేసుకునే అవకాశముంది అని అన్నారు. స్వరాజ్ బాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు పెద పిల్లల చదువుకు మరియు పేదల ఉపాధి కొరకు ఎంతో మందికి ఆర్థిక సహాయం ఎంతో మంది పెద విద్యార్థుల చదువు కొరకు కూడా ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. అదే విధంగా పాతూరి సత్యనారాయణ సతీమణి



పాతూరి ఇందిరా కూడా కోట దీపికకు రెండు వేల నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్వరాజ్ బాబు గారు, ఇందిరా గార్లు చేసిన ఈ సహాయాన్ని స్థానికులు ప్రశంసించారు. దీపిక తన జీవితాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. అనంతరం దీపిక స్వరాజ్ బాబుకు మరియు పాతూరి ఇందిరకు కృతజ్ఞతలు తెలిపారు..

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రైతు సంఘం నేతలు



**న్యూస్ 9, చిట్యాల:** శుక్రవారం రోజు చిట్యాల మండలంలోని శాంతినగర్ గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయ ఆగ్రో కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ సందర్శించి ,గత నాలుగు రోజులుగా ప్రామాణిక ఆధార్, సర్వర్ సమస్యల వలన పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. నిలిచిపోయిన సమాచారము రైతులకు తెలియక కొనుగోలు కేంద్రాలకు వచ్చి కూలీల పెట్టుబడితో వచ్చిన పత్తిని తిరిగి తీసుకెళ్లలేక ప్రైవేట్ కొనుగోలుదారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాచర్ కొర్రీల పేరుతో తక్కువ ధరకే పత్తిని అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి సాంకేతిక సమస్యలను సందర్శించి ,గత నాలుగు రోజులుగా ప్రామాణిక ఆధార్, సర్వర్ సమస్యల పునరుద్ధరించాలని తెలంగాణ రైతు సంఘం జయశంకర్ జిల్లా ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం టేకుమట్ల మండల కార్యదర్శి పోతవేణి కుమార్, అధ్యక్షులు వాయిలాల రమేష్, రైతులు జి శ్రీకాంత్, పి దావేందర్ పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో చెలరేగిన మంటలు

**ఘట్కేసర్ 14 జనవరి (న్యూస్ 9)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, యమనంపేట్ లో రేగు శివలింగం యాదవ్, రేగు కుమార్ యాదవ్, నర్రి శంకర్ యాదవ్ ముగ్గురు కలిసి రియల్ ఎస్టేట్ దందా నిర్వహిస్తున్న మల్లికార్జున రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో అకస్మాత్తుగా పొగలు రావడంతో దగ్గర్లో ఉన్నవారు ఫైర్ అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అర్పడం జరిగింది. వివరాల్లోకెళితే ఈరోజు శుక్రవారం కావడంతో ఉదయం దేవునికి పూజ కార్యక్రమం నిర్వహించి దీపం ముట్టించి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆఫీసులో ఉండి, భోజనం చేయడానికి ఆఫీస్ బంద్ చేసి ఇంటికి వెళ్లిన సమయంలో ఎలుకలు సంచరిస్తు దేవుని దగ్గర ఉన్న దీపం క్రింద పడవేయటంతో ఈ ఘటన చోటు చేసుకుని ఉంటుందని రియల్ ఎస్టేట్ యజమాని రేగు శివలింగం తెలియజేయడం జరిగింది. ఆఫీసులో ఉన్న ఫర్నిచర్ కాలిపోవడంతో సుమారు రెండు లక్షల ఏబై వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఆయన అన్నారు.



# విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త.. ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు అపార్ ఐడి ఉంటే చాలు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 'అపార్ ఐడీ' అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్-వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ.. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది.అందులోభాగంగానే అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది.విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి




చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి%శా% అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కలిపోయిన విజయ కిరాణం

## యజమాని బోల్ల అశోక్ గారిని పరామర్శించిన మంత్రి సీతక్క గారు

### కిరాణా సామాను మంటల్లో కాలిపోయి ఆర్థికంగా నష్టపోయిన బోల్ల అశోక్ గారిని ఆదుకుంటాం

**గోవిందరావుపేట**
తేది: 14.02.2025 శుక్రవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండల పసర గ్రామానికి చెందిన బోల్ల అశోక్ గారి విజయ కిరాణాషాపు విద్యుదాఘాతంతో వెలువడిన మంటల్లో కాలిపోయి సుమారుగా 9 లక్షలకు పైగా నష్టపోగా అట్టి కిరాణాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి సీతక్క గారు మంటల్లో కాలిపోయిన విజయ కిరాణాన్ని చూసి చలించిపోయి బోల్ల అశోక్ గారికి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి గారితో పాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.





# ఏపీలో బర్డ్ ఫ్లూ తో లక్షల కోళ్లు చనిపోవడం కలకలం సృష్టిస్తున్న సమయం లో ఈ వ్యాధి మనిషికి సోకిందంటే కనిపించే లక్షణాలు ఇవే

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో బర్డ్ ఫ్లూ కలకలం నేపథ్యంలో ఏపీ సర్కార్ అలర్ట్ అయ్యింది.రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది.గిరిజన గురుకులాల మెనూలో చికెన్ నిలిపివేతకు నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ స్కూళ్లకు చికెన్ నిలిపేశారు. చికెన్ స్థానంలో ఏదైనా శాకాహార కూర పండ్లు, స్వీట్లు అందించాలని సూచించారు.అయితే ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉంటే బర్డ్ ఫ్లూ ఒకవేళ మనుషులకు సోకితే లక్షణాలు ఇలా ఉంటాయని డాక్టర్లు చెప్పారు.జ్వరం వచ్చి శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది.గిరిజన గురుకులాల మెనూలో చికెన్ నిలిపివేతకు నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ స్కూళ్లకు చికెన్ నిలిపేశారు. చికెన్ స్థానంలో ఏదైనా శాకాహార తీవ్రమైన గొంతు నొప్పి, పొడిదగ్గు రావచ్చు. తలనొప్పి అలసటగా ఉంటుంది. శరీరమంతా నొప్పి, గందరగోళం, తీవ్ర అలసట అనిపించవచ్చు.వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి అనిపించవచ్చు. కొంత మందికి మలబద్ధకం లేదా వాంతులు, విరేచనాలు కనిపించవచ్చు. శరీరమంతా కండరాల నొప్పితో బాధపడొచ్చు.కళ్ళు ఎర్రబడటం, నీరు కారడం వంటి లక్షణాలు రావచ్చు.



# పల్నాడులో పెరుగుతున్న పులుల సంఖ్య

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో పులుల సంచారం పెరిగినట్లు అటవీ అధికారులు తెలిపారు.అటవీ ప్రాంతంలోని నీటికుంట వద్దకు వచ్చిన పులులను లెక్క తీసిన అనం తంర అధికారులు ఈ వివరా లు తెలిపారు.త్వరలో పూర్తి స్థాయి డేటా విడుదల చేయనున్నారు అధికారులు.. ఆ డీటేల్స్ తెలుసుకుందాం పదండి.ఏపిలోనే అతి పెద్ద పులుల అభయారణ్యంగా శ్రీశైలం సాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పేరు గాంచింది.గత కొంతకాలంగా ఈ అభయారణ్యంలో పులల సంఖ్య పెరుగుతూ వస్తుంది.పల్నాడు జిల్లాలో వ్యాపించి ఉన్న నలమల ఫారెస్ట్ పరిధిలో ఉన్న అభయారణ్యంలో కూడా గతంలో కంటే పులల సంఖ్య పెరిగినట్లు భావిస్తున్నారు.ఈ నెల పదో తేదితో పులుల గణన పూర్తయింది.అయితే పూర్తి స్థాయి వివరాలను ఇంకా ఫారెస్ట్ అధికారులు విడుదల చేయలేదు.ప్రాథమిక అంచ నాల ప్రకారం గతం కంటే వాటి సంఖ్య పెరిగినట్లు చెబుతు న్నారు.పులుల రక్షణ కోసం ఈ అభయారణ్యంలో అనేక చర్యలు చేపట్టడంతో వాటి సంఖ్య క్రమంగా పెరుగుతు న్నట్లు తెలుస్తోంది.సాసర్ పిట్స్(వన్యప్రాణులకు తాగునీరు అందేందుకు అడవుల్లో ఏర్పాటు చేసే గుంతలు) వద్దకు నీటి కోసం వచ్చిన పులులు ట్రాప్ కెమెరాలకు చిక్కాయి.ట్రాప్ కెమెరాలు,పాద ముద్రలు సేకరించిన పారెస్ట్ సిబ్బంది వీటి ఆధారంతోనే పులల సంఖ్యను లెక్కిస్తారు.రెండేళ్ల క్రితం పల్నాడు జిల్లా దుర్గి మండలం గజాపురం వద్ద వేసవిలో పులులు కనిపిం చాయి.రెండు పులులు కనిపిం చడమే కాకుండా ఆవుపై దాడి చేసి చంపేశాయి.అయితే తీవ్ర నీటి ఎద్దడి కారణంగా రక్షణ ప్రాంతం దాటి గ్రామాలవైపు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు.ఆ తర్వాత వెల్దుర్ది మండల పరిధిలోని నలమల ఫారెస్ట్‌లో మొత్తం ఆరు వరకూ పులులు ఉన్నట్లు అంచనా వేశారు.వీటిలో నాలుగు చిన్న పులులు అని భావిస్తున్నారు.ఈ క్రమంలోనే అటవీ సమీప ప్రాంతాల్లో వ్యవసాయ భూములున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.అదే విధంగా అడవిలోకి వెళ్లే సమయంలో పశువుల కాపరు లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చ రిస్తున్నారు.రెండు మూడో రోజుల్లో నల్లమల అటవీ ప్రాంతం



మొత్తంలో ఎన్ని పులులున్నాయో వాటి వివరాలను అధికారులు వెల్లడించే అవకాశం ఉంది.

# చికెన్ తినొద్దు బాబోయ్ అని ప్రభుత్వాలు చెబుతున్నా

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కోడి మెడ, తోక భాగాలతో పాటు కోడి ఊపిరితిత్తులను తినకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ భాగాల్లో హానికరమైన క్రిములు,బ్యాక్టీరియాలు ఎక్కువగా ఉంటాయని, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని చెప్పారు. అలాగే చికెన్ స్కిన్ ఎక్కువగా తినేవారిలో అనారోగ్యకరమైన కొవ్వులు పేరుకుపోతాయని పలు అధ్యయనాలు తెలిపాయి. అందుకే



కార్డియాలజిస్టులు చికెన్ చర్మాన్ని తినవద్దని సలహా ఇస్తుంటారు.

# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

**సూర్యాపేట,ఫిబ్రవరి14:** రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడీ గా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకారం

**న్యూస్ 9 ప్రతినిధి,** హైదరాబాద్ గాంధీ భవన్ లో గత కొద్ది రోజులు క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని వారికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్.



## జాగృతి యువ నాయకుని మరియు టీబీజీకేఎస్ 1 లైన్ 3 ఇంక్ లైన్ పిట్ సెక్రటరీ పుట్టినరోజును జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క నివాసంలో హైదరాబాదు లో అక్క చేతుల మీదుగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న బొగ్గుల సాయి కృష్ణ

**14ఫిబ్రవరిన్యూస్9 పెద్దపల్లిజిల్లా గోదావరిఖని**
గోదావరిఖని జీయం కాలనీకి చెందిన బొగ్గుల సాయి కృష్ణ తెలంగాణ జాగృతి ఆవిర్భావం ఉండి చురుకైన పాత్ర పోషిస్తూ కవితక్క సైన్యములో తనొక్క సైనికుడుగా తల్లో నాలుకలాగా మెదులుతూ ఆప్యాయంగా తమ్ముడు అనిపలకరిస్తూ జాగృతి జిల్లా నాయకుడు బొగ్గుల సాయి ఈరోజు తన అనుచర వర్గం తోటి హైదరాబాదుకు బయలుదేరి కవితక్క ఆశీస్సులు తీసుకొని కవితక్క చేతుల మీదుగా తన పుట్టినరోజును కేకు కట్ కట్ చేసి శాలువాతో సత్కరించు కున్నాడు కవితక్కతను ఆశీర్వదిస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని



ఆశీర్వదించినాది ఈ కార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తోట హరీష్ గౌడ్ జాగృతి యువ నాయకుడు మున్నా మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

### న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో అమరజవాన్లకు నివాళులు.

**(షాద్ నగర్ న్యూస్9) ఫిబ్రవరి 14**
విద్యార్థులు సమాజసేవలో పాల్గొనాలని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ )కోరారు.2019 ఫిబ్రవరి 14న పుల్వామా ప్రాంతంలో దేశంకోసం ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ సైనికులకు శుక్రవారం పట్టణంలోని సత్యనారాయణ దేవాలయం వద్ద విద్యార్థులతో కలిసి అమరజవాన్లకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ,,,ఫిబ్రవరి 14న పుల్వామా అనే ఊరిలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 40 మంది సైనికులు మరణించారని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు దేశానికి రక్షణగా ఉంటూ సేవ చేస్తున్న ఆర్మీ సైనికులను గుర్తు పెట్టుకోని



కచ్చితంగా నివాళులు అర్పించడమే కాకుండా,మన బాధ్యతగా గుర్తించాలని సూచి ంచారు. అప్పుడప్పుడు సైనికులకు ఇలాంటి వాటిని గుర్తుంచుకుంటూ కార్యక్రమాలు నిర్వ హించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,కోచ్,తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి మండలంలోని రైతుల కు విజ్ఞప్తి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా మీ మీ రైతు సేవ కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ ( రైతు నమోదు ) ను చేపించుకోవాలి. మీరు ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవడం వలన మీకు సెంట్రల్ గవర్నమెంట్ వారు, మరియు స్టేట్ గవర్నమెంట్ వారు ఇచ్చు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సన్న వడ్డీ పథకాలు పంట రుణాలు ఇలా తదితర పథకాలను మీరు పొందాలి అంటే పొలం ఉన్న రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రీ చెపించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి వారు బి ఎలమందరెడ్డి తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన డాక్యుమెంట్లు 1.ఆధార్ కార్డు జిరాక్స్ 2.పొలం పాస్ బుక్ 1- బి 3. ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్..ఇవి తీసుకొని మీరు త్వరితగతిన మీ మీ రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీని కంప్లీట్ చేసుకోవాలని కారంపూడి మండలంలోని రైతులకు తెలియజేయడమైనది..

# గురజాల మండలంలోని రైతుల కు విజ్ఞప్తి



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా మీ మీ రైతు సేవ కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ ( రైతు నమోదు ) ను చేపించుకోవాలి. మీరు ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవడం వలన మీకు సెంట్రల్ గవర్నమెంట్ వారు, మరియు స్టేట్ గవర్నమెంట్ వారు ఇచ్చు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సన్న వడ్డీ పథకాలు పంట రుణాలు ఇలా తదితర పథకాలను మీరు పొందాలి అంటే పొలం ఉన్న రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రీ చెపించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి వారు ఎం సంధ్యారాణి తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన డాక్యుమెంట్లు 1.ఆధార్ కార్డు జిరాక్స్ 2.పొలం పాస్ బుక్ 1- బి 3. ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్..ఇవి తీసుకొని మీరు త్వరితగతిన మీ మీ రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీని కంప్లీట్ చేసుకోవాలని గురజాల మండలంలోని రైతులకు తెలియజేయడమైనది..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మీ త్యాగాలను మరువలేం - వీర జవాన్లకు డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలో ఘన నివాళులు

**దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు వెళ్లాలని అంటూ యువతకు పిలుపు..! వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటున్న పాఠశాల**

**కరస్పాండెంట్ చింతల నరేందర్**





**నర్సంపేట**
పుల్వామా దాడిలో వీర మరణం పొందిన అమర జవాన్‌ల త్యాగాలను మరువలేం అంటు డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో పుల్వామా అమరవీరుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటు ముందుగా పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన 42 మంది అమర జవాన్ల ఫోటోలకు పూలమాలవేసి వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళిఅర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ.....పుల్వామా ఘటన 14 ఫిబ్రవరి 2019లో జరిగిందని ఈ ఘటనలో మన దేశానికి చెందిన ఆర్మీ జవాన్లు వీరమరణం పొందారని మాతృభూమి రక్షణ కోసం రాత్రనకా, పగలనకా కష్టపడుతున్న వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటూ యువత వారిని ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు వెళ్లాలని అంటూ విద్యార్థులకు పుల్వామా ఘటన గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందుగా పల్నాడు జిల్లా ఎస్సి సెల్ ఆధ్వర్యంలో మాచర్లలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ నెల 15వ తేదీన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి పుట్టినరోజు కావడంతో ముందుగా పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా పిన్నెల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళ నాయకురాలు మాజీ డైరెక్టర్ బుదల మరియమ్మ, మాజీ కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, ఎస్టీ సెల్ నాయకులు జాన్ పాల్ నాయక్, దళిత నాయకులు శ్యాంసన్, ప్రవీణ్, వడ్డెర సంఘం నాయకులు చల్లా కృష్ణ, కోమెర అంకారావు, వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షులు గుండెబోయిన శివ, బీసీ సెల్ నాయకులు బొంకూరి నాగేశ్వరరావు, మండల వైఎస్ఆర్సీపీ నాయకులు బొగ్గవరపు నాగరాజు, దాసు,అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఇక అంగన్వాడీల మెనూలో మార్పులు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల మెనూలో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చిన్నారులు, గర్భిణులకు అందించే పాలు, బాలామృతంలో మార్పులు చేస్తోంది. పాలకు బదులు పాలపొడి, బాలామృతంలో మరిన్ని పోషకాలు జోడించి అందించనుంది. ఇప్పటికే దీనిని పైలట్ ప్రాజెక్టుగా కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు. మెనూ మార్పు బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్ కు అప్పగించారు.



# డిసిసిబి మరియు పాక్స్ పదవీకాలం పొడిగింపు

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**





**హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్రలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది...ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారు డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్‌రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు మరియు టీజీ క్యాబ్ ఎండీ గోపి గారితో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు..ఈ సందర్భంగా రవీందర్ రావు గారు మాట్లాడుతూ..సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు ముందుగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారికి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క మరియు కొండా సురేఖ గారికి,జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు...ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు,రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు..

# వృద్ధురాలిపై దాడి నగదును అపహరణ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దాడి చేసి రూ.లక్ష రుపాయల నగదు అపహరించిన ఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడులో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణమ్మ (80) కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. దీన్ని పసి గట్టిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఇంట్లోకి ప్రవేశించారు.లోపల గడియపెట్టి వృద్ధురాలిని గొడకేసి బాది డబ్బులు ఇవ్వాల్సిందిగా బెదిరించారు. దీనితో భయాందోళనకు గురైన వృద్ధురాలు పెట్టేలో డబ్బులు ఉన్నాయని చెప్పటంతో దుండగులు రూ.లక్ష రూపాయల నగదును తీసుకుని వృద్ధురాలిని నిర్బంధించి బయట నుంచి గడియ పెట్టి పారిపోయారు. దాడి ఘటనలో వృద్ధురాలి తలకు గాయమైంది. సాయంత్రం కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవటంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నా సొంత చెల్లిగా భావిస్తున్నా యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్

**యువతిపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడిన యువకుడులితలపై కత్తితో పొడిచి, నోట్ల యాసిడ్ పోసి అత్యాచారంచికిత్స పొందుతున్న బాధితురాలులి బాధితురాలి తండ్రితో మాట్లాడిన మంత్రి నారా లోకేశ**



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లెకు చెందిన యాసిడ్ బాధితురాలు తండ్రి జనార్ధన్ కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. ఆయనకు పూర్తి భరోసా ఇచ్చారు. చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడిచేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం, అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను అంటూ మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అక్కడే ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తో కూడా మాట్లాడిన లోకేశ్.. బాధితురాలు కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

# ఏపీలో శివరాత్రికి 3,500 ప్రత్యేక బస్సులు: ఏపీఎస్ఆర్టీసీ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖమైన 99 శైవ క్షేత్రాలకు భక్తులు వెళ్లి వచ్చేందుకు వీలుగా 3,500 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. అత్యధికంగా వైఎస్ఆర్ జిల్లాలో 12 క్షేత్రాలకు, నెల్లూరు జిల్లాలోని 9 క్షేత్రాలకు, తిరుపతి జిల్లాలో 9 క్షేత్రాలకు, నంద్యాల జిల్లాలో 7 క్షేత్రాలకు బస్సులు తిప్పనున్నట్లు పేర్కొంది. మొత్తంగా ఈ ప్రత్యేక బస్సుల ద్వారా రూ.11 కోట్ల రాబడి వస్తుందని అంచనా వేసింది.




# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో కార్మికులకు ప్రమాదం



**ప్రమాదంలో గాయపడిన 6 వ్యక్తులకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు రాజధానికి తరలింపు**

**దామరచర్ల 14 ఫిబ్రవరి, ( న్యూస్ 9 )**
నల్లగొండ జిల్లా దామచర్ల మండలం వీర్లపాలెం గ్రామం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లో ఫిబ్రవరి 14న, మధ్యాహ్న సమయంలో 2వ,యూనిట్ బాయిలర్ వద్ద పాతులోతు రుప్లా,రూపవత్ హథీరాం,రూపవత్ లింగా,సైదా,వెంకటేశ్వర్లు తోపాటుగా వికాస్ అను వ్యక్తులు తమ విధుల్లో నిమగ్నమైన సమయంలో వారిపై ప్రమాదవషత్తు అనుకోకుండా ఒక్కసారిగా వేడితో కూడిన బూడిద శరీరంపై పడటంతో తీవ్ర గాయాలు కావడం జరిగింది.వెంటనే విద్యుత్ పరిశ్రమ యొక్క వైద్య సిబ్బంది స్పందించి ప్రథమ చికిత్స అందించడం జరిగింది.అనంతరం మెరుగైన చికిత్స కొరకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను రాజధాని లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని నల్లగొండ జిల్లా దామచర్ల మండలం వాడపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పత్రిక ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది.ప్రస్తుతం ప్రమాదం జరిగిన వారి ఆరోగ్య పరిస్తితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి

# హైడ్రా దూకుడు... రిసార్ట్, కన్వెన్షన్ హాల్ నేలమట్టం!



**హైదరాబాద్ :** చెరువును ఆక్రమించి కట్టారంటూ ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ హాల్ ను హైడ్రా నేలమట్టం చేసింది. గత కొన్ని రోజులుగా కాస్త సైలెంట్ గా ఉన్నట్లు కనిపించిన హైడ్రా.. తాజాగా మరోసారి పెద్ద ఎత్తున విరుచుకుపడింది! ఇందులో భాగంగా... చెరువును ఆక్రమించి కట్టిన ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ హాలును హైడ్రా నేలమట్టం చేసింది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ విలేజ్ లోని కోమటి కుంటలో ఈ కూల్చివేతలు చేపట్టింది. అవును... చెరువును ఆక్రమించి కట్టారంటూ ప్రకృతి రిసార్ట్, కన్వెన్షన్ హాల్ ను హైడ్రా నేలమట్టం చేసింది. ప్రధాన రహదారి పక్కనున్న చెరువూ ఎఫ్.టీ.ఎల్. పరిధిలోని భారీ భవనాలు, విడిది కేంద్రా లు, ఫంక్షన్ హాల్, ఇతర నిర్మాణాలను హైడ్రా పూర్తిగా తొలగిం చింది. ఈ సందర్భంగా స్పందించిన హైడ్రా కమిషనర్ కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... ఈ ప్రకృతి రిసార్ట్స్ నిర్మాణాలన్నీ చెరువులో ఉన్నట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సర్వేలో స్పష్టమైందని రంగ నాథ్ వెల్లడించారు. ఇదే సమయంలో భవనాలకూ అనుమతులు లేవని తెలిపారు. వాస్తవానికి.. సర్వే అనంతరం యజమానులకు నోటీసులు ఇవ్వగా.. వారు హైకోర్టును ఆశ్రయించారని రంగనాథ్ తెలిపారు. ఈ సమయంలో అటు యజమానులు, ఇటు హైడ్రా వాదనలు విన్న న్యాయస్థానం.. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని తీర్పు చెప్పింది. అయితే.. వీటిని తామే తొలగించుకుంటామని యజమానులు నెల సమయం అడిగారు. అయితే.. నెల దాటినా అవి అలానే ఉండటంతో తామే కూల్చేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరి ంచారు. మరోపక్క అనుమతులు లేని ప్రకటనల హోరి ంగులపైనా హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. దీంతో.. పలు ఏజెన్సీల ప్రతినిధులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిశారు. ఈ సమయంలో.. తమకు ఓ 10 రోజుల సమయం ఇస్తే స్వయంగా తొలగించుకుంటామని కోరారు. అయితే అం దుకు రంగనాథ్ అంగీకరించలేదు. ఈ సందర్భంగా ఇప్పటికే మీకు చాలా సమయం ఇచ్చామని.. అయినప్పటికీ మీరు చర లు తీసుకోకపోవడంతోనే కూల్చుతున్నామని వివరించారు. ఈ నేపథ్యంలోనే.. కొత్వాల్ గూడ, నార్సింగ్, శంషాబాద్, గొల్లపల్లి రోడ్డు, తొండుపల్లి, తెల్లాపూర్ మొదలైన ప్రాంతల్లో గత వారం రోజుల్లో సుమారు 53 ప్రకటనల రంగనాథ్ తెలిపారు.

# తన 'ఓటమి' 6 నెలల ముందే తెలుసట.. మరీ పార్టీ ఓడుతుందనీ తెలుసా?



**వరంగల్ :**తెలంగాణలో 15 నెలల కిందట జరిగిన ఎన్నికల్లో అధికార మార్పిడి.. పదేళ్ల బీఆర్ఎస్ పాలన పోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం.. ఇవన్నీ అందరికీ తెలిసిన చరిత్ర. వాస్తవానికి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందని ఎక్కువ శాతం మంది భావించారు. ఏ కొందరో రాజకీయం బాగా తెలిసినవారే అప్పటి ప్రభుత్వ వ్యతిరేకతను గుర్తించారు. ఇప్పుడు మాత్రం ఓ నాయకుడు ఓటమి ఆరు నెలలు ముందుగానే తెలిసిందని అంటున్నారు. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచారు. నియోజకర్గం మారినా విజయం మాత్రం చేజారలేదు. తొలిసారి ఎన్నికల్లో తప్ప దాదాపు మూడు దశాబ్దాలు ఓటమి అన్నదే ఎరుగరు. అలాంటాయన 2023 నవంబరులో జరిగిన ఎన్నికల్లో తన రాజకీయ అనుభవం అంత వయసు కూడా లేని మహిళా అభ్యర్థి చేతిలో పరాజయం పాలయ్యారు. ఆయనే వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వరంగల్ లో ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతానని తనకు ఆరు నెలల ముందే తెలిసిందన్నారు. కానీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రోత్సాహంతో పోటీచేశానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఎన్నికలొస్తే భారాసకు 100 సీట్లు ఖాయమన్నారు. కేసీఆర్ దార్శనికతతో పాలిస్తే.. 15 నెలల్లోనే కాంగ్రెస్ అన్ని రంగాల్లో దివాలా తీయించిందని విమర్శించారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు. సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమయ్యారని, ఆయనకు 6 నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పనితీరుపై వాకబు చేయడానికి వరంగల్ రావడానికి రాహుల్ యత్నించారని, అయితే, తన నిజస్వరూపం బయటపడుతుందని ముఖ్యమంత్రి ఢిల్లీ పెద్దలతో మాట్లాడి రాహుల్ పర్యటనను రద్దు చేయించారన్నారు. కాగా ఎర్రబెల్లికి తన ఓటమి ఆరు నెలల ముందే తెలిస్తే.. పార్టీ ఓటమి కూడా తెలిసి ఉండాలి కదా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్నాయి.

మరి ఆయన పార్టీకి ఈ విషయం చెప్పారా? అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎర్రబెల్లి తమకు క్షేత్రస్థాయిలో ఎదురుగాలి వీస్తోందనే విషయాన్ని అయినా చేరవేశారా? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

# వంశీపై 16 క్రిమినల్ కేసులు.. రిమాండ్ రిపోర్ట్ లో షాకింగ్ విషయాలు!

**విజయవాడ :**న్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకిని హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు గురువారం రాత్రి విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సమయంలో.. ప్రభుత్వం తరుపున వీరగంధం రాజేంద్ర ప్రసాద్, వంశీ తరుపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అర్ధరాత్రి 2:30 గంటల వరకూ ఇరుపక్షాలు వాదనలు వినిపించాయి. ఈ క్రమంలో సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి రామ్మోహన్.. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవిస్తూ వల్లభనేని వంశీతో పాటు అతడి అనుచరులు లక్ష్మీపతి, శివరామ కృష్ణ ప్రసాద్ లకు 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు వారిని విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. ఈ సమయంలో వంశీ రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలు వెల్లడించారు. అవును... వల్లభనేని వంశీ రిమాండ్ రిపోర్ట్ లో పలు కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. ఇందులో భాగంగా... గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడి కేసులో సత్యవర్ధన్ ను బెదిరించడంలో వంశీ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ సమయంలో మరణ భయంతోనే వంశీ అనుచరులు చెప్పినట్లు సత్యవర్ధన్ చేశాడని గుర్తించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో... వంశీకి నేర చరిత్ర ఉందని.. అతనిపై ఇప్పటివరకూ 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని.. సత్యవర్ధన్ ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంలో ఏ7, ఏ8 కీలకంగా వ్యవహరించారని రిమాండ్ రిపోర్ట్ లో వెల్లడించారు! కాగా... గురువారం ఉదయం వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి దాడి చేశారన్న అభియోగంపై అతడిని



అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది! ఈ సమయంలో వంశీతో పాటు అతడి అనుచరులైన శివరామకృష్ణ, లక్ష్మీపతి లపైన పోలీసులు కేసు నమోదు చేశారు

# విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




**హైదరాబాద్ :** రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం ఆయా నియోజకవర్గాల్లో అనువైన స్థలాలను పరిశీలించాలని విద్యా శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్థలాల సేకరణతో పాటు ఇతర వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆదేశించారు .వంద నియోజకవర్గాల్లో నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసే లా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయి ంపు పూర్తయితే.. ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచనలు చేశారు. స్కూళ్లకు కేటాయించిన స్థలాలు అనువైనవా లేదా అని సర్వే చేయించాలని సూచించారు. ఒకవేళ కేటాయించిన స్థలాలు అనువుగా లేకపోతే మరో చోట కేటాయిం చాలని అన్నారు. ఆయా జిల్లాలలకో చెందిన కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

అందుకు సంబంధించిన పూర్తి నివేదికను వారం రోజుల్లోగా విద్యాశాఖ అధికారులకు అందజేయాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# బాయ్ ఫ్రెండ్ నెంబర్ బ్లాక్ చేశాడని పీఎస్ లో ఫిర్యాదు



**అనంతపురం జిల్లా:**ఈ రోజు ప్రేమికుల దినోత్సవం కావ డంతో.. జంటలన్నీ సంబరాలు చేసు కుంటుండగా, సింగిల్స్ అంతా జంటలయ్యే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా బాయ్ ఫ్రెండ్ తన నెంబర్ బ్లాక్ చేశాడని.. కాస్త సాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసింది ఓ యువతి. ఈ విషయం ఇంట్రస్టింగ్ గా మారింది. అవును... సాధారణంగా సిటీలో షీ టీమ్స్ కి, ఊర్లలో పోలీస్ స్టేషన్ కి అమ్మాయిలు ఎవరైనా అబ్బాయిల విషయంలో కాల్ చేస్తే అందుకు ప్రధానంగా ఈవ్ టీజింగ్ కానీ, నమ్మించి మోసం చేశాడని కానీ కారణాలుగా ఉంటాయని చెబుతారు. అయితే.. రొటీన్ కి భిన్నంగా తాజాగా బాయ్ ఫ్రెండ్ తన నెంబర్ ను బ్లాక్ చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది ఓ యువతి. వివరాల్లోకి వెళ్తే... సార్.. నా బాయ్ ఫ్రెండ్ నా ఫోన్ నెంబర్ ను బ్లాక్ లో పెట్టాడు.. మీరు కాస్త అతడికి ఫోన్ చేసి, మాట్లాడండి సర్.. ఎలాగైనా నా నెంబర్ అన్ బ్లాక్ చేయించండి సర్.. అని అనంతపురం జిల్లా గుత్తిలో ఓ యువతి 100కు డయల్ చేసింది. దీంతో... గుత్తి పీఎస్ పోలీసులు ఆమెను సంప్రదిం చారు. ఒదులో భాగంగా... గుత్తి పోలీస్ స్టేషన్ నుంచి బ్లూ కోల్ట్ కానిస్టేభుల్ సుధాకర్ ఆ యు వతిని సంప్రదించారు. అయితే.. ఆ యువతి మాత్రం, పోలీసులు తన ఇంటివద్దకు రావొద్దని చెప్పింది. తన బాయ్ ఫ్రెండ్ తో మాట్లాడి నా నంబర్ అన్ బ్లాక్ చేయిస్తే చాలని రిక్వస్ట్ చేసింది. దీంతో... అతడి నెంబర్ తీసుకున్న కానిస్టేబుల్.. డైల్ చేసి చూసినా కాల్ రిసీవ్ చేయలేదని అం టున్నారు. దీంతో.. ఆ విషయం సదరు యువతికి చెప్పిన పోలీస్... దీనిపై నేరుగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం మంచిదని సూచించినట్లు చెబుతున్నారు. దీంతో... ఈ విషయం ఆస క్తిగా మారింది. డయల్ 100 ను ఇలా కూడా వాడుతున్నారా అనే కామెంట్లు వినిపిస్తున్నాయి

# భారత్ కు మరో 2 విమానాల్లో పంపనున్న ట్రంప్ సర్కార్

**అమెరికా:**ట్రంప్ రూటు సపరేటు అన్న విషయం తెలిసిందే. ఏ లెక్కకు ఆ లెక్కే అన్నట్లుగా ఆయన తీరు కనిపిస్తోంది. ఓవైపు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో ఉన్న వేళలోనే.. ఆ దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన భారతీయులను వెనక్కి పంపే కార్యక్రమానికి సంబంధించిన అప్డేట్ వెలువడటం ఆసక్తికరంగా మారింది. సాధారణంగా ఇలాంటి నిర్ణయాల్ని సదరు దేశ ప్రధాని పర్యటిస్తున్నప్పుడు తాత్కాలికంగా ఆపేసి.. ఆ తర్వాత పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవటం కనిపిస్తుంది. ట్రంప్ సర్కారు తీరు మాత్రం అందుకు భిన్నంగా మారింది. త్వరలో మరో రెండు విమానాల్లో అక్రమ వలసల్ని భారత్ కు పంపేయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న వచ్చే విమానంలో 170 –180 మంది.. ఆ తర్వాత మరికొంత మందిని పంపను న్నట్లుగా చెబుతున్నారు. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వలసల్ని వెనక్కి పంపే కార్యక్రమాన్ని ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ముమ్మరం చేయటం తెలిసిందే. ఇప్పటికే 104 మంది భారతీ యులను ఫిబ్రవరి 5న భారత్ కు తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ స్పందించింది. ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. అమెరికా వద్ద మరో 487 మంది భారతీయుల జాబితదా ఉందని.. వీరంతా వెనక్కి వస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం గమనార్హం. అమెరికా తీరుపై భారత్ ఎక్కడా అభ్యంతరం వ్యక్తం చేయటం లేదన్నది తెలిసిందే. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయుల్ని వెనక్కి పంపినట్లుగా పేరకొన్నారు. ఇలా వెనక్కి పంపిన వారికి సంబంధించిన గణాంకాల్ని తాజాగా వెల్లడయ్యాయి. 2009లో భారత్ కు తిరిగి పంపిన భారతీయులు 734 ఉంటే.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని పంపిన వైనాన్ని వెల్లడించింది. ఇదిలా ఉంటే.. అక్రమ వలసదారుల్ని తీసుకొచ్చే విమానాల్ని అమ్రత్ సర్ లో దించటాన్ని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం తప్పు పడుతోంది. పంజాబ్ ఇమేజ్ ను డ్యామేజ్ చేయాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వం మండిపడుతోంది. బీజేపీ పాలనలో ఉన్న హర్యానా.. గుజరాత్ రాష్ట్రాల్లో వలసల్ని తీసుకొచ్చే విమానాల్ని ఎందుకు ల్యాండింగ్ చేయటం లేదు? అని ప్రశ్నిస్తున్నారు. మరి.. దీనికి మోడీ సర్కారు ఏమని బదులిస్తుందో?



# పీక్స్ కు రాజాసింగ్ ఫస్ట్రేషన్.. వెళ్లిపో అంటే వెళ్లిపోతాడట

**గోల్కొండ జిల్లా :**సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ గా నిలిచే బీజేపీ ఎమ్మెల్యే (గోషామహల్) రాజాసింగ్ తాజాగా తన ఫస్ట్రేషన్ బాంబ్ ను పేల్చారు. తాను పార్టీలో ఎదుర్కొంటున్న వేధింపుల్ని భరిస్తున్నట్లుగా వ్యాఖ్యానించారు. తానిక భరించలేకపోతున్నట్లుగా పేర్కొన్న అతడు.. పార్టీకి అవసరం లేదు వెళ్లిపో అంటే తాను పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా ఒక మీడియా సంస్థతో ప్రత్యేకంగా మాట్లాడిన సందర్భంలో వ్యాఖ్యాని ంచారు. 2014లో తాను బీజేపీలో చేరినప్పటి నుంచి వేధింపుల్ని భరిస్తున్నట్లుగా పేర్కొన్న రాజాసింగ్.. 'ఇక భరించలేకున్నా. పార్టీకి అవ సరం లేదు వెళ్లిపో అని చెబితే ఇప్పటికిప్పుడు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అంటై మరో సంచలనానికి తెర తీశారు. గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని ఎస్సీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని తాను సూచన చేయగా.. అందుకు భిన్నంగా మజ్లిస్ నాయకులతో తిరిగే వారికి ఇవ్వటమేంటి? అని ప్రశ్నించారు. పార్టీలో కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే.. ఈ ఎన్నిక విషయం తనకు తెలీదని చెప్పారని.. ఆ ఆన్సర్ తో తనపై దాగిన కుట్ర కోణం బయటకు వచ్చిందన్నారు. తాను ఇప్పటివరకు బీఆర్ఎస్..కాంగ్రెస్.. మజ్లిస్ నేతలతో యుద్ధం చేసుకుంటూ వచ్చానని.. సొంత పార్టీలోనూ యుద్ధాన్ని కొనసాగించాల్సిన పరిస్థితిని ఎదురవుతుందన్న ఆవేదనను వ్యక్తం చేయటం గమనార్హం.



# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన చికెన్ అమ్మకాలు!




**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వైరస్ భయాందోళనను కలిగిస్తోంది. కొన్ని వారాలుగా చాలా ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లకు వైరస్ సోకి పెద్ద ఎత్తున మృత్యువాత పడుతుండడంతో చికెన్ తినేందుకు ప్రజలు భయపడుతున్నారు. కోళ్ళ ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ ధరలు భారీగా తగ్గినా.. భయంతో చాలా వరకు చికెన్ తినేందుకు ఇష్టపడడం లేదు. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో హైదరాబాద్ చికెన్ అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు మటన్, చేపల వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మటన, చేపలకు భారీగా గిరాకీ పెరిగిపోయింది. తెలంగాణ ప్రభుత్వం అలర్ట్..పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడుతుండడంతో తెలంగాణ సర్కారు అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నాణ్యతగా లేని చికెన్ విక్రయిస్తున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టే విభాగం కొరడాను ఝులిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పటాన్ చెరులోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఫుడ్ సేఫ్టీ నిర్వహించారు.

న్యూస్ 9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.. డబ్బులు కట్టాలని కాల్స్ వస్తున్నాయా?

**హైదరాబాద్ :** సమాజంలో సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు అదును చూసి తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా సైబర్ క్రిమినల్స్ దోపిడీకి తెగబడుతున్నారు. ఇక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మీరు ఇందిరమ్మ ఇంటికి ఎంపికయ్యారు డబ్బులు కట్టాలి అంటూ ఫోన్ కాల్స్ చేస్తూ అమాయక ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ళ పథకం పేరుతో సైబర్ నేరంఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేసుకున్న వారికి ఫోన్ కాల్స్ చేస్తూ.. మీరు ఇందిరమ్మ ఇల్లుకు అప్లికేషన్ చేసుకున్నారు కదా మీ పేరు ఎంపిక అయింది.. మీరు డబ్బులు కట్టాలి అని చెబుతూ లబ్ధిదారులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ చేసి మీరు డబ్బులు కడితేనే మీకు



ఇందిరమ్మ ఇల్లు వస్తుందని లేదంటే రాదని చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు గందరగోళానికి గుర వుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ళకు డబ్బులు కట్టాలని ఫేక్ కాల్స్ఒకపక్క ప్రభుత్వం ఎవరు ఎవరికి ఒక రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, మధ్య దళారులను నమ్మవద్దని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది. అయితే ఇందిరమ్మ ఇంటికి ఎంపికైన వాళ్ళు డబ్బులు కట్టాలని ఫోన్ కాల్స్ వస్తుండడంతో అవి నిజమైన ఫోన్ కాల్స్ నా, ఫేక్ ఫోన్ కాల్స్ నా అర్థం కాక లబ్ధిదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇక ఈ విషయాన్ని అధికారులు మరియు పోలీసుల దృష్టికి తీసుకు వెళుతున్నారు.ఈ ఫోన్ కాల్స్ పై పోలీసులు చెప్తుందిదేఅయితే పోలీసులు ఇందిరమ్మ ఇంటికి డబ్బులు కట్టాలని ఎటువంటి ఫోన్ కాల్స్ ప్రభుత్వం నుంచి రావడంలేదని, ఎవరు పొరపాటున కూడా ఈ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని చెబుతున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న పథకాల విషయంలో కూడా సైబర్ నేరగాళ్లు ఫ్రాడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సైబర్ క్రిమినల్స్ ఆట కట్టించడానికి రంగంలోకి దిగిన పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు.సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలంటే ఇలా చెయ్యండిఎవరైనా ఇటువంటి కాల్స్ వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఇటీవల కాలంలో వస్తున్న ఫోన్ కాల్స్ విషయంలో అందరూ తసా మ్త్ జాగ్రత్త. ముఖ్యంగా నగదు లావాదేవీలు అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ తో చెయ్యొద్దు.

# ఖమ్మం జిల్లా అంగన్వాడీ స్కూల్ లో దారుణం.. చిన్నారి అని కూడా చూడకుండా !

**ఖమ్మంజిల్లా:**ఖమ్మం జిల్లా గోపాలపురంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న అంగన్వాడి స్కూల్ లో పాపను ఆయా విచక్షణ రహితంగా కొట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ దెబ్బలకు తట్టుకోలేక చిన్నారి వీపుపై వాతలు రావడమే కాకుండా జ్వరంతో అనారోగ్యం బారిన పడడంతో ఘటన వెలుగు లోకి వచ్చిం ది. ఈ



ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చిన్నారి కుటుంబ సభ్యులు సంబంధిత ఆయాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గోపాలపురంలో నివసిస్తున్న బండ్ల వెంకటనారాయణ.. తన మనవరాలిని అంగన్వాడీ సెంటర్ 1 నందు చదుకునేందుకు పంపించారు. అయితే అక్కడ ఆయాగా పని చేస్తున్న ఖాసింబీ విచక్షణ రహితంగా పసి పాప అని కూడా చూడకుండా పచ్చిబరెకతో కొట్టింది. దీంతో చిన్నారికి ఒళ్లంతా వాతలు పడి జర్వం తగిలందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.తన మనవరాలిని కొట్టిన ఆయా సెంటర్ టీచర్ లను తక్షణమే తొలగించాలని లేదంటే సెంటర్ లో చదువుకోవడానికి పిల్లలు రావడానికి భయపడతారని వెంకటనారాయణ అన్నారు. అసలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను దండించి బెత్తంతో కొట్టె హక్కు ఎవరిచ్చారని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోనే పరిస్థితి ఇలా ఉంటే.. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలని కోరారు.

# వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రులు వంగలపూడి అనిత, సవిత షాకింగ్ కామెంట్స్!

**విజయ నగరం:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది .తాజాగా వల్లభనేని వంశీ అరెస్టు పైన ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్ట్ సక్రమమేనని ఆమె పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ లో తనకు కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.వంశీ అరెస్ట్ పై హోం మంత్రి అనిత ఏమన్నారంటే వల్లభనేని వంశీ అరెస్టుకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయని కేసులు పెట్టి అరెస్టు చేసే విషయంలో జాగ్రత్తగానే పోలీసులు వ్యవహరిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇక వైసిపి నేతలు ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా అపాయింట్మెంట్ ఇవ్వలేదని చెబుతున్నారని నిన్న డీజీపీ బిజీగా ఉండొచ్చు అంతమాత్రాన ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు అన్నారు. అయినా ఈ ఎనిమిది నెలల్లో వైసినేతలు డిజిపిని ఎన్నిసార్లు కలవలేదో చెప్పాలన్నారు.హోం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులపై వంగలపూడి




అనిత ఇక ఇదే సమయంలో విజయ నగరంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎ స్ఓ బుల్లెట్ బ్యాగ్ మిస్ కావడం దుర దృష్టకరమని దానిపై విచారణ కొనసా గుతుందని వంగలపూడి అనిత వెల్లడించారు. అయితే బడ్జెట్లో ప్రజల రక్షణే ప్రాధాన్యతగా హోం శాఖకు ప్రత్యేకంగా కేటాయింపులు రానున్నాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టడం పైన ప్రత్యేక కసరత్తు చేస్తున్నామన్నారు.వంశీ అరెస్ట్ పై స్పందించిన మంత్రి సవితగత ప్రభుత్వం హోంశాఖకు సంబంధించి 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కన పెట్టిందని ఇప్పుడు తమ హయాంలో 73 పథకాలను పునరుద్ధరించామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇదిలా ఉంటే వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు పైన మంత్రి సవిత స్పందించారు. టిడిపి పార్టీ ఆఫీస్ పై దాడి చేయడం కేసు పెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణమని ఆమె మండిపడ్డారు.మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయి: మంత్రి సవితఅసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని ఘోరంగా అవమానించారని గుర్తుచేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్లభనేని వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సవిత పేర్కొన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలే కూలిపోయాయని దీనికి మన పురాణాలే సాక్ష్యమని మంత్ర సవిత గుర్తు చేశారు. జగన్ చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకొని వదిలేసాడని బాబాయి పై గొడ్డలి వేటు వేశాడని మంత్రి సవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. అమరావతి మహిళలకు సైతం నాడు అన్యాయం చేశాడని మంత్రి సవిత టార్గెట్ చేశారు.

# బీజేపీ పక్కా వ్యూహం

## నెగ్గిన వక్ఫ్ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ:**భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఉభయ సభలలో ఆమోదించుకుంది.భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఉభయ సభలలో ఆమోదించుకుంది. దాంతో వక్ఫ్ బోర్డు సవరణలు ఇక మీదట అమలులోకి రానున్నాయి. ఇక రెండు సభలలో దీని మీద విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని నివేదికకు ఆమోద ముద్ర పడింది. గతంలో వక్ఫ్ బోర్డు సవరణల విషయంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ యాక్షన్ కమిటీ నివేదికను జనవరి 29న పార్లమెంట్ కి అందచేసింది.ఇక పార్లమెంట్ తొలిదశ బడ్జెట్ సమావేశాలకు చివరి రోజు అయిన ఫిబ్రవరి 13న లోక్ సభ, రాజ్యసభలలో ఈ నివేదికను ఆమోదించారు. ఈ సందర్భంగా విపక్షాలు నినాదాలు చేసి సభలో నిరసనలు తెలిపారు. తాము కొన్ని అభ్యంతరాలను బిల్లు విషయంలో తెలిపామని అలా తాము సూచించిన సవరణలను బిల్లులో లేకుండా చేసి నివేదికను ఆమోదించరాదని



వారు పట్టుబట్టారు. అయితే విపక్షాల అభ్యంతరాలు ఎలా ఉన్నా పెద్దల సభలో వక్ఫ్ బోర్డు సవరణల బిల్లు నివేదిక అమోదం పొందింది.ఇక ఈ బిల్లులో 14 సవరణలను బీజేపీ చేసింది. వాటిని యధాతధంగా నివేదికలో ఉంచారు. అదే సమయంలో కాంగ్రెస్ డీఎంకే టీఎంసీ, ఆప్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఎం ఐ ఎం వంటి పార్టీలు సూచించిన సవరణలను మార్పులను కమిటీ తిరస్కరించింది అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇక వక్ఫ్ బోర్డు బిల్లుకు చేసిన కొత్త సవరణల ప్రకారం ఇక మీదట వక్ఫ్ బోర్డులలో ముస్లింలతో పాటుగా ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుని ముస్లిం వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉభయ సభలు మాత్రం ఆమోదించాయి. దీంతో రానున్న రోజులలో వక్ఫ్ బోర్డులలో గణనీయమైన మార్పులు రానున్నాయి అని అంటున్నారు.ఇదిలా ఉంటే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు నివేదిక ఆమోదం ద్వారా బీజేపీ తన పంతం నెగ్గించుకుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పుడు వక్ఫ్ బోర్డు అయిందని, రానున్న రోజులలో గురుద్వార, చర్చిలు, ఆలయాల ఆస్తులను సైతం లక్ష్యంగా చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేసింది. ఏది ఏమైనా బీజేపీ చాలా వ్యూ హాత్మకంగా వక్ఫ్ బిల్లు సవరణలకు ఆమోదం తెచ్చుకుందని అం టున్నారు. మరి దీని అమలు ప్రభావం దాని వల్ల ఏర్పడే పర్య వసానాలు అన్నీ కూడా ఏమిటి అన్నది రానున్న రోజులలో తేలనుంది.

# ఇదేం బలుపు? స్కూల్ ఫేర్ వెల్ కు 35 లగ్జరీ కార్లతో రచ్చ ర్యాలీ



**సూరత్ నగర:**విన్నంతనే ఉలిక్కిపడటమే కాదు.. ఎంత సంపన్నులు అయితే మాత్రం మరీ ఇంత బలుపా? అన్న భావన కలుగక మానదు. ప్లస్ టూ చదువుతున్న మైనర్ కుర్రాళ్లు స్కూల్ ఫేర్ వెల్ పార్టీ వేళ.. సూరత్ రోడ్లపై రచ్చ రచ్చ చేవారు. వార్షిక పరీక్షల సందర్భంగా నిర్వహించే ఫేర్ వెల్ పార్టీని రోటీన్ కు భిన్నంగా నిర్వహించాలని భావించిన 35 మంది విద్యార్థులు వినూత్న ర్యాలీకి తెర తీశారు. తమ తల్లిదండ్రుల్ని కేసుల్లో ఇరికించారు. అసలేం జరిగిందంటే..సంపన్నులకు నిలయమైన సూరత్ లో ఒక స్కూల్ ఉంది. ఓల్పాడ్ ప్రాంతానికి చెందిన ఈ ఖరీదైన స్కూల్ కు ఇటీవల ఫేర్ వెల్ పార్టీ నిర్వహించారు. స్కూల్లో ప్లస్ టూ చదివే విద్యార్థులు ఈ పార్టీని గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని భావించారు. ఇందుకోసం ఒక మాట అనుకొని.. తమ ఇళ్లల్లో ఉండే లగ్జరీ కార్లు (ఒక్కటి కూడా సాదాసీదా కారు లేదు) బెంజ్.. ఫోర్షే.. బీఎండబ్ల్యూ లాంటి 35 ఖరీదైన కార్లను వేసుకొని.. సూరత్ రోడ్లపై ఒక ర్యాలీ మాదిరి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చేసిన హడావుడి.. విన్యాసాలు అన్నిఇన్ని కావు. కొందరు విద్యార్థులు డోర్ల మీద కూర్చుంటే.. మరికొందరు సన్ రూఫ్ మీద స్మోక్ గన్ లను పట్టుకొన్నారు. దారి పొడువుగా కేకలు.. అరుపులు.. కేరింతలతో రచ్చ రచ్చ చేశారు. వీరి తీరుపై సూరత్ నగర ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారం పోలీసుల వరకు వెళ్లింది.విచారణ జరిపిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 35 లగ్జరీ కార్లలో 26 కార్లను గుర్తించి..22 కార్లను సీజ్ చేశారు. మిగిలిన కార్ల కోసం వెతుకుతున్నారు. కార్లు నడిపిన మైనర్ కుర్రాళ్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేశారు. మొత్తంగా డబ్బున్న అహంకారం.. తాము ఏమైనా చేయగలమన్న తీరు ఆందోళనకు గురి చేసేదిలా ఉందని చెప్పాలి. ఈ తరహా బలుపు చర్యలపై కఠిన చర్యలు తీసుకోవటమే కాదు.. రానున్న రోజుల్లో ఆ దిశగా ఆలోచించటానికి సైతం భయపడేలా చర్యలు ఉండాలన్న మాట వినిపిస్తోంది.

# బుల్లెట్ నడిపాడని చేతులు నరికేశారు.. తమిళనాడులో ఘోరం

**తమిళనాడు :**విన్నంతనే ఉలిక్కిపడటమే కాదు.. తాలిబాన్ తరహా చర్యలకు పాల్పడిన ఈ ఆరాచకానికి తమిళనాడు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఒక దళిత యువకుడు తనకు ఇష్టమైన బుల్లెట్ బండిని నడపటం ఘోరమైన నేరంగా భావించటమే కాదు.. రెండు చేతుల్ని నరికేసిన అరాచక ఘటన తాజాగా చోటు చేసుకుంది. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఈ దారుణ ఉదంతం జరిగింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు పెట్టటం.. ముగ్గుర్ని అరెస్టు చేయటం లాంటి జరిగినా.. అసలు ఇంతటి దారుణం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.శివగంగ జిల్లా మేల్ పిడవూరు గ్రామానికి చెందిన అయ్యాసామి.. శివగంగలోని ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ఇతగాడు తనకు ఎంతో ఇష్టమైన బుల్లెట్ బండి కొన్నాడు. ప్రతి రోజు తనకెంతో ఇష్టమైన బుల్లెట్ బండిని నడుపుకుంటూ కాలేజీకి పోతున్నారు.



ఇతగాడి తీరును భరించలేకపోయారు ఆ గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు ఆగ్రహంగా ఉన్నారు.జాతి తక్కువవాడివి బుల్లెట్ బండి నడుపుతావా? అంటూ రాయలేని భాషను వాడారు. అంతేకాదు.. తమ ముందే బండి ఎక్కటం.. బుల్లెట్ బండి కావాల్సి వచ్చిందా? అంటూ ఇష్టారాజ్యంగా మాట్లాడటమే కాదు.. అతగాడి మీద దాడి చేశారు. ఈక్రమంలో కత్తులతో యువకుడి రెండు చేతులని నరికేశారు. ఈ ఉదంతం షాకింగ్ గా మారింది. రెండు చేతులుతెగిన వేళలో.. చుట్టుపక్కల వారు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వెంటనే అతడి రెండు చేతుల్ని అతికించేందుకు వైద్యులు సర్జరీ చేస్తున్నారు.బాధితుడ్ని ఆసుపత్రికి తరలించిన వేళలోనూ.. అతడి మీద దాడి చేసిన వారు అక్కడితో ఆగలేద సరికదా.. అతడి ఇంట్లోకి వెళ్లి సామాన్లను ధ్వంసం చేయటం గమనార్హం. తమ కంటే తక్కువ కులా నికి చెందిన వ్యక్తి ఖరీదైన బుల్లెట్ వాహనాన్ని కొని నడప´టా న్ని సైతం జీర్ణించుకోలేని సమాజం మన చుట్టూ ఉందన్న విష య ం అర్థమైనప్పుడు.. వెన్నులో చిన్నపాటి వణుకు రాక మానదు.

# మీకు రేషన్ కార్డు ఉందా..?

**హైదరాబాద్ :** రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం ఇస్తామని రాష్ట్రం ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. కానీ పలు కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలు నేపథ్యంలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 4. 59 లక్షల టన్నుల సన్న బియ్యం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు 6 కేజీల బియ్యం అందిస్తారు. ఇప్పటికే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యం పెడుతున్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులు, విద్యార్థులు కలిపి ప్రతినెలా 2.30 లక్షల సన్న బియ్యం అవసరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ వద్ద 4.59 లక్షల టన్నుల సన్న బియ్యం



ఉంది. ఈ నిల్వలు రెండు నెలలకు సరిపోతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిల్వలతోపాటు అటు సన్న వడ్ల మిల్లింగ్ కూడా జరుగుతోంది. మరోవైపు మరో రెండు నెలల్లో యాసంగి ధాన్యం సేకరణ ప్రారంభం అవుతుంది. ఈలోపు వానాకాలం సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్ చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇక రాష్ట్రంలో మొత్తం 89.98 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. 2.81 కోట్ల మంది లబ్ధి దారులు ఉన్నారు. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తారు. అయితే పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించుకోకుండా రీసైక్లింగ్ కు పంపిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా జరగట్లేదు!

## - సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, ఫిబ్రవరి 14 : కరీంనగర్ జిల్లా తారక్ హోటల్ లో నేడు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. స్క్రూటినీ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వూట్కూరి నరేందర్ రెడ్డి గా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి తర్వాత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా పేరును మార్చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని



కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేశారని అన్నారు. అల్ఫోర్స్ అనేది ఒక సైంటిస్ట్ కి సంబంధించిన పేరు అని, ఎన్నికల క్రమ సంఖ్యలో ఎలా పరిగణించారని ప్రశ్నించారు. స్క్రూటినీ జరిగిన తర్వాత జిల్లా కలెక్టర్ గారు నరేందర్ రెడ్డి పేరును ఎలా మార్చాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు.
మేము ముందు నుండే మీడియా సాక్షిగా చెప్తూనే ఉన్నాం మాపై కుట్రలు చేస్తున్నారని .. నా పేరు క్రమసంఖ్యలో కిందికి తీసుకువెళ్లాలి ఉద్దేశంతోనే చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని పార్టీలతో కలిపి మొత్తం ఎమ్మెల్సీ ఎన్నికల బీఫామ్ లు పది మాత్రమే వచ్చాయి , కానీ రాత్రికి రాత్రి 11వ బి ఫామ్ శ్రీకాంత్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇచ్చారు. ఇండిపెండెంట్గా డిక్లేర్ చేసిన అభ్యర్థికి బి ఫాం ఎలా వచ్చిందో చెప్పాలని అన్నారు .నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి ... మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు.సెక్షన్ 15 ప్రకారం పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు మార్చుకోవాలనుకుంటే ఫామ్ నంబర్ 4 సమర్పించక ముందే మార్చుకోవాలి. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే క్లారిఫికేషన్ తప్పులని చెప్తున్నారని అన్నారు.గాంధీ భవన్ ఎన్నికల లేక భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికల అంటూ మండిపడ్డారు. నేడు రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్ కు దరఖాస్తులు సమర్పించిన సర్దార్ రవీందర్ సింగ్ దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి, పెంద్యాల మహేష్, కెంసరం తిరుపతి, రామ్ యాదవ్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ (చోటు) ఔదార్యం



రాజన్న సిరిసిల్ల జిల్లా/తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 14 : కొన్ని రోజుల క్రితం మరణించిన ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన ఆదేవు అనురాధ కుటుంబానికి తమ వంతు సహాయంగా 50కిలోల బియ్యాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) అందజేశారు. గడ్డం మధుకర్ (చోటు) కు ఆదేవు అనురాధ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నాం రమేష్, శ్రీరాం అంబాదాస్, బిట్ల భరత్, ఎల్లె అభిసాయి, కొండ శ్రీకాంత్ (చింటూ), కొక్కుల నవీన్, బిట్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య గిరీంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

-అరుదైన ఆలయానికి కొత్త హంగులు -భక్తులకు సౌకర్యాల కల్పన
-బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ

కరీంనగర్/శంకరపట్నం, ఫిబ్రవరి 14 : శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు, పూల మాల సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వ



ంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అరుదైన శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూరు నియోజకవర్గం పరిధిలో ఉండడం, ఆ స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మత్స్యగిరీంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో కొత్తగట్టు గ్రామ ప్రజలే కాకుండా నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కొండపైన కొలువైన ఈ ఆలయం పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు.
**కొత్తగట్టు ఆలయానికి కొత్త హంగులు:** తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించానని అని చెప్పారు. ఈ ఆదాయానికి కొత్త హంగులు కల్పిస్తానని ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే తాను చేసిన కృషి వల్లనే ఆలయం దశలవారీగా అభివృద్ధి చెందుతోందని, ఈ ఆలయంలో భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి జిల్లా కార్యదర్శి బండారు తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పద్మ, కొత్తగట్టు గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, ఆలయ పూజారి మురళీధర చారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాండ లో మొబైల్ ఉమెన్స్ కాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఉచిత శిబిరం




(కుత్బుల్లాపూర్ ప్రతినిధి) దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ లో గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ మరియు ఎఐజి హాస్పిటల్ వారిచే ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు మరియు అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.. కోట్లరూపాయలు విలువ చేసే టెక్నాలజీ తో. మహిళా మణులకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవగాహనా కల్పించి సమస్యలు ఉంటే అందుకు అయ్యే ఖర్చులు భరించడం చాలా గొప్ప నిర్ణయం అని గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ వారిని కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలిపారు స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి వారి బృందము పాల్గొని గ్రామములో తిరిగి అవగాహనా కల్పించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆరు నెలల్లో ఒకసారి ఈ పరీక్షలు చేయించుకుని శిబిరానికి వచ్చిన మహిళలకు ఉద్దేశించి అవగాహన పరిచారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ప్రతి వార్డు గ్రామములో గ్రాన్యుల్స్ ఇండియా కంపెనీ తరుపున పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని అందుకు అందరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ చిగురుపాటి బృందము స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల సర్వే ప్రజెంటేషన్ లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి



(కుత్బుల్లాపూర్ ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు, రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్ లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎం ప్రతాప్



(కుత్బుల్లాపూర్ ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి (జాతర)బ్రహ్మోత్సవాలకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా,ప్రతాప్ మాట్లాడుతూ,శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త రాగూర్ రాజేందర్ సింగ్, రాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రఫీక్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల ప్రాణాలు నిలుస్తున్నాయి

-రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ.సి.చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



(కుత్బుల్లాపూర్ ప్రతినిధి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్ నాగలక్ష్మి మరియు మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ .సి. చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి మరియు కె. జగన్ తో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సి.ఎం.ఆర్. ఎఫ్ .సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వేణు యాదవ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# "శ్రీ వారాహి టైలర్స్ షాప్ "ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్...




(కుత్బుల్లాపూర్ ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ లో తాతాజీ గారి సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన " శ్రీ వారాహి టైలర్స్ షాప్ " ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం శ్రీ వారాహి టైలర్స్ యాజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు.

## జర్నలిస్టు కాలనీవాసులకు కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కేటాయించాలి

(కుత్బుల్లాపూర్ ప్రతినిధి) నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులకు సామాజిక అవసరాలకు స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లి తహసీల్దార్ పూల్ సింగు కు విజ్ఞాపన పత్రంఅందజేశారు. 2007వ సంవత్సరంలో స్థానిక విలేకరులకు సర్వేనంబర్ 334 నిజాంపేటలో అప్పటి ప్రభుత్వం లేఅవుట్ చేసి స్థలాలను ఇచ్చిందని



తహసీల్దార్ కు జర్నలిస్టులు వివరించారు. నాడు స్థలాలు ఇచ్చి ఇండ్లునిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాలనీ సామాజిక అవసరాలకు స్థలం కేటాయించలేదని వివరించారు. స్థానిక కాలనీవాసుల అవసరాల రీత్యా జర్నలిస్టు కాలనీలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని సామాజిక అవసరాల కొరకు కేటాయించుటట్లు చూడాలని తాసీల్దారును జర్నలిస్టులు అభ్యర్థించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపనలు పంపిస్తానని తగిన నిర్ణయం తీసుకుంటామని తాసిల్దార్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ అధ్యక్షుడు అస్గార్ మారుతి సాగర్. అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్. ఎం దేవేందర్ గుప్తా. ఏ. గోవిందరావు. మేకల జీతయ్య. కోట కృష్ణారావు. కొమటి రమేష్. పితాని శ్రీనివాసరావు. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివరాలు సేకరించడం... రెక్కీతో చోరీ చేయడం

ఎలక్ట్రానిక్ పరికరాల ఘరానా దొంగల పట్టివేత
రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం
వివరాలు వెల్లడించిన విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు

విజయవాడ,ఫిబ్రవరి14: వాళ్లంతా చూడ్డానికి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే అయినా..దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరిస్తారు. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడ నగరంలో సంచలనం రేపిన రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ పోలీసులు ఏర్పాటు చేసిన సురక్ష పథకం నిందితులను పట్టించింది. వారి నుంచి రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన దీప్ చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్ కుమార్, జయప్రకాష్‌లు విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈనెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు స్కెచ్ వేశారు. ముందుగా రెక్కీ నిర్వహించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరకకుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ.2.5కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బిహార్‌లో ఉన్నట్లు గుర్తించి.. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బిహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్ ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. రంజిత్ అనే వ్యక్తి నిందితులకు గోడౌన్ల వివరాలు అందిస్తారని పోలీసులు గుర్తించారు. విజయవాడ సిటీ పరిధిలో సురక్ష పథకంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో నిందితులను సులువుగా గుర్తించగలిగామని సీపీ తెలిపారు.

# రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

- ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం
- పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి,ఫిబ్రవరి14: నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యం లోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడ ఆ తరహా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చల్లూరు ఇసుక యార్డులో ప్రత్యేక బృందం తనిఖీ



**కరీంనగర్/వీణవంక, ఫిబ్రవరి 14 :** వీణవంక మండలం చల్లూరు లోని ఇసుక స్టాక్ యార్డ్, రీచ్ పాయింట్ వద్ద ప్రత్యేక బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. రెవిన్యూ, మైన్స్, పోలీస్, రవాణా శాఖ అధికారుల బృందం ఇసుక స్టాక్ యార్డులోని నిల్వలను పరిశీలించింది. రాయల్టీ ఇన్ స్పెక్టర్ నమోదు చేసిన ఇసుక రవాణా వివరాల రిజిస్టర్లు తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. చల్లూరు రోడ్డులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, పోలీస్, రెవెన్యూ, మైన్స్, రవాణా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బృందం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వరరావు, వీణవంక పోలీస్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, రెవిన్యూ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**-ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్**



**కరీంనగర్, ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా పాలనను ఆశీర్వదించాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్నిటిని పరిష్కరించగలిగే నాయకుడు నరేందర్ రెడ్డే అని అన్నారు. ఇప్పటికే యాభై ఆరువేల ఉద్యోగాలు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని కాళీలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటుందని కోమటిరెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్, ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, ముల్కల కవిత, అస్థాపురం తిరుమల జ్యోతిరెడ్డి, రజితా రెడ్డి, హసీనా, స్వప్న, పద్మ, శిల్ప, మూల జైపాల్, నెల్లి నరేష్, సుదర్శన్,కిషన్, సలీమొద్దిన్, షెహన్న, మాసూంఖాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ MLC అభ్యర్థులను గెలిపించండి

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్**



**కరీంనగర్, ఫిబ్రవరి 14 :** కరీంనగర్ ప్రెస్ భవన్ లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా దీనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సెంట్రల్ కో ఆర్డినేటర్ నిషాని రామచంద్రం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్నలతో కలిసి పాల్గొన్న అయన మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నిక అనేది చరిత్రలో నిలిచి పోయేదిగా ఉండబోతుంది అని అయన పేర్కొన్నారు. ఈ ఎన్నిక విద్యను వ్యాపారం చేసేవాళ్లకు విద్యావేత్త కు జరుగుతున్న పోరు అని అయన పేర్కొన్నారు. ఎంతో మంది నిరుద్యోగులను ఉన్నత ఉద్యోగులను తయారు చేసిన ఘనత ప్రసన్న హరికృష్ణకి ఉందని అయన పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ల సమస్య లను పరిష్కరించే నాయకుడు కేవలం హరికృష్ణ గారే అని అన్నారు. అదేవిదంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన యాటకారి సాయన్న గారు %ఎజూం% విధానం రద్దు చేసి %ూాజ% ను అమలు చేయాలని పోరాటం చేస్తున్నారని అయన పేర్కొన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా అన్ని సమస్యలపై అవగాహన వున్న సాయన్నని గెలిపించండి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మాతంగి అశోక్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ కామారెడ్డి జిల్లాల ఇంచార్జి లు అన్ని జిల్లాల అధ్యక్షులు జిల్లా కమిటీ ల నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

# ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**– బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ**





**రాజన్న సిరిసిల్ల జిల్లా/తంగళ్లపల్లి, ఫిబ్రవరి 14 :** విద్యార్థులంతా ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్, స్టోర్ రూంలోని బియ్యం, ఇతర ఆహార పదార్థాలను సిద్ధం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరు విద్యార్థులు ఉన్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ, పరిసరాలు శుభ్రం చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మ్యాథ్స్, బాటనీ పాఠ్యాంశాలు బోధించారు. ఆయా పాఠ్యాంశాల్లో అనుమానాలు నివృత్తి చేశారు.

# మహిళలు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు..!

**-భారత సంస్కృతికి విశేష కృషిచేసిన అహల్యా బాయి హెూల్కర్...**

**-వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితం....**

**-పాడి, పంట రైతుకు రెండు కళ్ళు.....**









**కరీంనగర్, ఫిబ్రవరి 14 :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత , వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వావలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలు విజయవంతంగాకొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని , జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి , సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత, ధీరవనిత అహల్యాబాయి హెూల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కళ్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. మమ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వావలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని , ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ వ్యవసాయ విధానమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి, నీరు, గాలి నాణ్యతను మెరుగు పరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం, ఉపాధి కలిగించుకోవచ్చన్నారు. పాడి పశువులు, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూలమైనవని అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహా ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహా కార్య వాహిక కామారపు మంజుల, నగర కార్యవాహిక కళ్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి లతో పాటు కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పలు సందర్భాలలో స్వాధీనం చేసుకున్న 64 వాహనాల యజమానులు సరైన పత్రాలు చూపెట్టి వాహనాలను తీసుకవేళ్ళవచ్చు

**– ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/సిరిసిల్ల, ఫిబ్రవరి 14 :** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను మరియు వివిధ సందర్భలలో సీజ్ చేయబడిన 64 వాహనాల యజమానులు 6 నెలలలోపు సరైన పత్రాలు చూపెట్టి అట్టి వాహనాలను తీసుకవేళ్ళచు అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు,గుర్తు తెలియని 64(ఆటోలు 06, కార్స్ 03, ద్విచక్రవాహనాలు 55.) వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కి తరలించడం జరిగిందని, అట్టి వాహనాల యజమానులు ఆరు నెలల వ్యవధిలో సరైన ధృవ పత్రాలను చూపించి తిరిగి తీసుకోవచ్చని, ఒకవేళ వాహన యజమానులు లేనియెడల వారి కుటుంబ సభ్యులు సరైన పత్రాలు చూపెట్టి తీసుకవేళ్ళచు అని, లేని పక్షంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి 6 నెలల తరువాత వాహనాలను వేలం వేయడం జరుగుతుంది అని అన్నారు. వాహన యజమానులు సంబంధిత పత్రాలతో ఈ రోజు నుండి ఆరు నెలల లోపు తడూర్ నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మోటార్ వెహిల్ సెక్షన్ నందు సంప్రదించాలని ఇతరత్రా సమాచారం కోసం 87126 56428 ,90009 10619 ఫోన్ నంబర్లలను సంప్రంచాలని తెలిపారు. నోట్ :వాహన యజమానులు 6 నెలలలోపు తీసుకపోనీ వాహానాలకు వేలం వేయడం జరుగుతుందని,ఈ యొక్క వేల 6 నెలల తరువాత నిర్వహించడం జరిగుతుందని, వేలం తేదీ ఎప్పుడు అనేది మేము మీకు తెలియజేస్తాము.

# న్యాయమూర్తి పై దాడి న్యాయ వ్యవస్థను ఆవమానించినట్టే

**- న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి చేటు.**

**- న్యాయాన్ని కాపాడే న్యాయవాదులు, న్యాయమూర్తుల దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్టు.**

**- కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేదన.**

**కరీంనగర్, ఫిబ్రవరి 14 :** రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగ రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్




కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్బంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సేనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం

**- ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధినవుతా - కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**





**జగిత్యాల, ఫిబ్రవరి 14 :** రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఓటమిని ముందే అంగీకరించాయని భయంతోనే తనపై ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా విష ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల, నియోజకవర్గాల్లో పట్టభద్రులు కాంగ్రెస్ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు రిహాల్సర్ లాంటివని కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా ఉండి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని... అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు ప్రకటించి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిందని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా చేసే విష ప్రచారాలను తిప్పికొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి పట్టభద్రుని కలిసి వివరించాలని తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్.. ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు పలువురు మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత తోనే ఆరోగ్యం

**కరీంనగర్, ఫిబ్రవరి 14 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన ఆశా కార్యకర్తలకి ఒకరోజు పునచ్చరణ శిక్షణ కార్యక్రమం రెండవ బ్యాచ్ కి నిర్వహించడం జరిగినది.ఇందులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎన్ సి డి వ్యాధులు ప్రబలుతున్నాయని ఇవి రాకుండా ఉండడం కొరకు ప్రజలందరూ సమతుల్య ఆహారము తీసుకుంటూ సరియైన వ్యాయామం మరియు యోగా ధ్యానం వంటివి చేస్తు మానసిక ప్రశాంతతతో ఆరోగ్యంగా ఉండేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తద్వారా డయాబెటిస్, హైపర్టె న్షన్ మరియు గుండె పోటు,క్యాన్సర్ వంటి వంటివి రాకుం డా ప్రజలు జాగ్రత్త వహించాలని, ప్రతిరోజు మనము తీసుకునే ఆహారములో ఎక్కువ భాగము కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ కాకుండా తగిన సమతుల్య ఆహారంలో ఇతర తృణధాన్యాలు కూడా ఆహారంలో చేర్చుకొని తగిన శ్రమ చేస్తూ ఆరోగ్యంగా మీరు మరియు మీకుటుంబం ఉంటూ



సమాజంలో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను కోరడం జరిగింది. ఆల్ వైట్స్ అనగా ఉప్పు ,చక్కెర, మైదా మరియు నూనెతో చేసిన పదార్థములు చాలా తక్కువగా తీసుకోవాలని తీసుకున్న ఆహారానికి తగిన విధంగా శ్రమ చేసి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటూ తద్వారా బీపీ షుగర్ మరియు స్ట్రోక్స్ వంటి జబ్బులు రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ ఉమా శ్రీరెడ్డి, డిపిహెచ్ఎన్ఓ విమల, హెచ్ ఈ ఈ ఓ రాజగోపాల్, రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులైన గ్రామపంచాయతీ కార్మికుని పై దాడి

**నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్**

**గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలి**

**జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**





**కొండపాక మండల్ :** కొండపాక మండల కేంద్రంలో దళితులైన గ్రామపంచాయతీ కార్మికుడు నరసింహు లు విధులు నిర్వహిస్తుంటే గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు ఇద్దరు ఆసవాభ్యంగా దాడి చేయడం సరికాదని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని అదే గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు దాడి చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, శుక్రవారం రోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీఓ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు, దాడికి గురైన గ్రామపంచాయతీ కార్మికుడు ని కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ పరామర్శించారు, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు, గ్రామంలో ఉన్న చెత్తను మురికిని శుభ్రం చేస్తూ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని కల్పిస్తున్నటువంటి దళితులైన గ్రామపంచాయతీ కార్మికులపై దాడి చేయడం ఏంటని క్రమశిక్షణ లేకుండా ప్రజలు ఉండగానే అసభ్యంగా దుస్తీస్తూ దాడి చేయడం జరిగిందన్నారు, నిందితుల ను వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి, జిల్లా కమిటీసభ్యులు అముల బాల నరసయ్య, బర్మ కొమురయ్య, జలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, ఆరుట్ల నర్సింలు, గొడుగు నారాయణ, సుధాకర్, కొమ్ము ఆంజనేయులు, గణేష్, కుమార్, నరసింహ చారి, లచ్చవ్వ, ఎల్లవా, కనుకవ్వ, నాగవ్వ, ఐలయ్య గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడి జరిగిన రోజునే భారత దేశం లో “బ్లాక్ డే “ గా పిలుచుకుంటారు..



**జహీరాబాద్:** నేటితో పుల్వామా దాడికి అరేళ్లు.. ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలైన రోజు...సరిగ్గా ఆరేళ్ళ కిందట ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40 సైనికులు బలయ్యారు. జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై లేత్‌పుర (అవంతిపురా సమీపం)లో 2019 ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుంది. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది.ఈ సందర్భంగా జహీరాబాద్ నందు బీదర్ ఎక్స్ రోడు లో అమరవీరుల స్తుపానికి పూలమాలలు వేసి నివాళులు అరిపించడం జరిగింది. ఈ కారిక్రమంలో అడ్వికేట్ గోపాల్, రాయిపల్లి నర్సిములు, బేడబుడగజంగం యూవజన సంఘం నాయకులు ప్యార్ల నాగేష్,మాదినం శివప్రసాద్, హొలియదాసరి సంఘం మేకల రాములు, అడ్వకేట్ గోపాల్ కృష్ణ, గువ్వాలి రామేష్,ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్,ప్యార్ల దశరత్, కడమంచి గోపాల్,జై విజ్ఞన భారతి టౌన్ అధ్యక్షులు మహమ్మద్ ఫాయిమ్,పస్తం శ్రీనివాస్, టేకి మోహన్,జనం న్యూస్ రిపోర్టర్ ఇమ్రాన్, మరియు సిద్దేశ్వర మటం శివ స్వాములు, పాల్గొన్నాడం జరిగింది.

# దొంగే...దొంగ అన్నట్టుగా ఉంది

**కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవితల తీరు హాస్యాస్పదం**

**బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



**సూర్యాపేట :** దొంగే...దొంగ అన్నట్టుగా బిఆర్ఎస్ నేతల తీరు ఉన్నదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో పాత్రికేయులతో ముచ్చటిస్తూ... ప్రపంచ రాజకీయాలలో కేసీఆర్ చెప్పినన్ని అబద్ధాలు ఎవరు చెప్పలేదని, దళితులకు ముఖ్యమంత్రి పదవి మొదలకొని, దళితులకు మూడెకరాల భూమి, అందరికీ దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, 59 ఏళ్లకే పెన్షన్, పథకాలతో పాటు ఉచిత ఎరువులు ఇస్తామని, నాలుగు వారాల్లో ప్రపంచం నివ్వెర పోయే వార్త చెప్పుతానని చెప్పి నేటికి సరిగ్గా నాలుగు ఏళ్ళు అయిందని రైతులను నమ్మించి నట్టేట ముంచిన ఘన చరిత్ర కేసీఆర్ ది అని, అధికారం ఉన్నన్నాళ్ళు విచ్చలవిడిగా విశృ%శీ%కలంగా ప్రవర్తించిన చరిత్ర కేటీఆర్ ది అని, ట్రంకు పెట్టెలో బట్టలు పెట్టుకొని హైదరాబాదు రోడ్లపై తిరిగిన హరీష్ రావు కు తోటపల్లిలో విలాస వంతమైన ఫామ్ హౌస్ ఎలా నిర్మించారని, కిరాయి ఇంటిలో జీవనం గడిపిన కల్వకుంట్ల కవిత, పొట్ట తిప్పల కొరకుబ్యూటీ పార్లర్ నడిపించిన కవిత ఇప్పుడు ఇంత విలాస వంతమైన జీవితం గడిపేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని, ప్రజా ప్రతినిధిగా వారి జీతం ఎంత అని, వారి బత్యం ఎంత అని, దాని లో మిగిలేది ఎంత అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీల రిజర్వేషన్ 24%కు తగ్గించి, బీసీలను నిలువునా దగా చేసిన ఘన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది అని, అధికారం పోగానే బీసీల పట్ల మొసలి కన్నీళ్లు కాలుస్తున్నారని, ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే సమగ్ర కుటుంబ సర్వేలో మీ దగ్గర ఉన్న రిపోర్టర్ బయట పెట్టాలని, పెట్టగలిగే దమ్ము ధైర్యం ఉందా అని ఆయన సవాల్ విసిరారు.

# పేద విద్యార్థుల హాస్టల్లకు ఏబీవీపీ అండ



**మహేశ్వరం :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్బీనగర్ విభాగ్ దిల్సుక్నగర్ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక హాస్టల్ విద్యార్థులు నిరసనకు దిగారు. స్థానిక దిల్సుఖ్నగర్ నగరంలోని పి%డ%టీ కాలనీలో ఉన్నటువంటి బీసీ బాయ్స్ అంబర్ పేట ఆశ్రం కాలేజ్ హాస్టల్ లో నాణ్యమైన భోజనం అందించడం లేదంటూ విద్యార్థులు రోడ్ పైకి ఎక్కి ధర్నా నిర్వహించారు.వారు ఎన్నో రోజుల నుండి సమస్యలు ఎదుర్కొంటూ గతంలో కూడా దీని పై ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం పట్టించుకోవడం లేదు అని.... ఎవరికి చెప్పిన స్పందించకుండా ఉన్నందుకు... అదే విధంగా విద్యార్థులకు అందించాల్సిన భోజనాన్ని పురుగుల అన్నం పెట్టడం వలన విద్యార్థులు రోడ్ పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు..అనంతరం వారికి మద్దతుగా ఎబివిపి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామావత్ సతీష్, దిల్సుఖ్నగర్ నగర కార్యదర్శి గంగాధర్, అజయ్, రాకేష్ , మరియు నగర కార్యదర్శి విశ్వతేజ, నగర సంయుక్త కార్యదర్శులు చంటి, ప్రవీణ్, మున్నా, అరుణ్, అర్జున్, పవన్, అండగా ఉండి ధర్నా కొనసాగించారు వసతి గృహాల పర్యవేక్షణ అధికారి సంజీవ్ గారు వచ్చి సమస్యలు, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# అంత్యక్రియలకు మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ ఆర్థిక సహాయం!!





**ఇబ్రహీంపట్నం :** ఇటీవల మరణించిన మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన సపవత్ గోపాల్ S/O తర్యా గుండె పోటు ఆకస్మాతుగా మరణించడం జరిగింది వారి యొక్క ఆర్థిక ఖర్చుల కోసం ఎక్స్ – ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ గారు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్లు,యట శ్రీనివాస్,తరసింగ్ V,అబ్బానాగోని సోమయ్య,కనుక యాదయ్య,పూజ రమేష్,కనుక శ్రీను, శ్రీశైలం, జంగయ్య,కారంతోత్ మోతిలాల్,రామావత్ కిషన్, మోతిలాల్ పటాన్ అఖిల్ ఖాన్ ( బీసీ నాయకులు) పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై గురువారం జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ ...



**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తి పై గురువారం జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ కూకట్పల్లి బార్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కోర్టు బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజు, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ అఖిలేష్, సీనియర్ న్యాయవాది కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాయిదా వేసే దురలవాటుతో అనర్థాలు !

మనలో అందరికీ ఎంతో కొంత వాయిదా వేసే గుణం సహజంగానే ఉంటుంది. అనవసరమైన విషయాల్లో కాలయాపన చేస్తూ, మన అసలైన పనులను లేదా లక్ష్యాలను వాయిదా వేస్తూ ఉండడం సాధారణంగా జరుగుతుంది. టివీ చూస్తూనే, స్మార్ట్‌ఫోన్లో తలదూర్చుతూనో, మిత్రులతో పిచ్చాపాటి మాట్లాడుతూనో, అతి నిద్ర పోతూనో మనం చదువులను, చేయవలసిన పనులను లేదా అందుకోవలసిన గమ్యాలను కొన్ని నిమిషాలు, గంటలు, రోజులు, లేదా నెలలు వాయిదా వేస్తూ ఉంటాం. ఇలా “తరువాత చేద్దాం లే” అనే ఆలోచన ఒక దురలవాటుగా మారిపోతుంది. ఇది దీర్ఘకాలిక దురలవాటుగా మారితే మనం చేరుకోవాల్సి గమ్యాలను దూరం అవుతూ వైఫల్యాలను బహుమతిగా తీసుకోవలసి వస్తుందని మరిచిపోతాం. మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భాద్యతలను, చదువులను, నిర్ణయాలను పక్కన పెట్టి అనవసర, ప్రాధాన్యం లేని లేదా తక్కువ ప్రాధాన్య పనుల్లో కాలయాపన చేయడాన్ని “వాయిదా వేసే తత్వం”గా పిలుస్తాం. వాయిదా వేసే దుర్గుణం పెరిగితే వ్యక్తి ఎదుగుదల ఆగిపోవడం, జీవితం నిస్సారం కావడం సహజంగా జురుగుట చూస్తున్నాం. దాదాపు 70 శాతం మంది యువతకు ఈ వాయిదా రోగం ఉందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.

**వాయిదా వేసే దుర్గుణ దుష్ఫలితాలు :**

వాయిదా వేసే దుర్గుణాలతో జీవితంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడడం, జీవితంలో అపజయాలు మూటకట్టుకోవడం జురుగుతుంది. ఈ దురలవాటు వల్ల మన భవిష్యత్తు, ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు, ఉత్పాదకత లాంటివి దెబ్బతింటాయి. సరియైన సమయానికి సరైన పనులు చేయకపోవడంతో గడువు దగ్గరవుతున్న కొద్దీ మానసిక ఒత్తిడి పెరుగుతూ ప్రతికూల భావోద్వేగాలకు, శారీరక అనారోగ్యాలకు లోనవడం జరుగుతుంది. ఈ దురలవాటు వల్ల అందివచ్చిన అవకాశాలు చేజారడం, లక్ష్యాలకు దూరం కావడం వంటివి జరుగుతాయి. చివరి నిమిషంలో పనులకు ఉపక్రమించడంతో పనిలో నాణ్యత లోపిస్తుంది. వాయిదా వేసే గుణం కలిగిన ప్రబుద్ధులకు సమాజంలో చెడ్డ పేరు, మానవ సంబంధాలు సన్నగిల్లడం, అందరి అంగీకారం లేకపోవడం, ఆందోళన పెరగడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలం వాయిదాలు కొనసాగితే శారీరక పటిష్టత, నిద్ర, వ్యక్తిగత శ్రద్ధ, పనిలో ఏకాగ్రతలు సడలిపోతాయి.

**వాయిదా వేయడానికి కారణాలు - తీసుకోవలసిన జాగ్రత్తలు:**

వాయిదా వేయడం అనే దురలవాటుకు కారణాలుగా స్వయం ప్రేరణ కొరవడడం, వైఫల్యం అవుతామనే భయం, సమయపాలనతో నియంత్రణ కొరవడడం, తాత్కాలిక సుఖాలకు లొంగి పోవడం, పొరపాటు జరుగుతుందేమో అనే అనవసరమైన ఆందోళనలు లాంటివి గుర్తించబడ్డాయి. వాయిదా వేసే తత్వం నుంచి బయట పడడానికి మనం చేయవలసిన పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించుకోవడం, సరైన సాధ్యమైన లక్ష్యాలను మాత్రమే నిర్ణయించుకోవడం, చేయవలసిన పనులను ప్రాధాన్యతాక్రమంలో పెట్టుకోవడం, ప్రతి పనికి అవసరమైన సమయం మాత్రమే కేటాయించుకోవడం, ఏకాగ్రత సడలకుండా చూసుకోవడం, నీకు నువ్వే జవాబుదారీతనాన్ని ప్రదర్శించడం, సకాలంలో పూర్తి చేసిన పనుల నుంచి మానసిక సంతృప్తిని పొందడం లాంటివి కొనసాగించాలి.

వాయిదా వేసే గుణం అందరికీ ఉన్నప్పటికీ కొందరు ఆ గుణాన్ని తగ్గించుకుంటూ, తమను తాము హెచ్చరికలు చేసుకుంటూ, లక్ష్యాలను సకాలం అందుకుంటూ, వ్యక్తిగత ఎదుగుదల సాధించికుంటూ, తక్కువ సమయంలో ఎక్కువ పనులను చేసుకుంటూ, మానసిక ఆరోగ్యంతో ముందడుగు వేస్తూ, జీవితంలో ఎదురయ్యే జయాపజయాలను సమానంగా తీసుకుంటూ, అపజయాలను విజయవంతంగా అధిగమిస్తూ సమాజ మార్గనిర్దేశనం చేసే స్థాయికి ఎదుగుతూ, జీవితాన్ని ఆసాంతం ఆస్వాదించడం అలవాటు చేసుకుంటారు. నేటి నుంచే వాయిదా వేసే ఆలోచనలకు స్వస్తిపలికి, ఏ సమయంలో ఏ పని పూర్తి చేయాలో తెలుసుకొని మసలుకుందాం, మనదైన ఒకే జీవితాన్ని ఒడుపుగా, అమృతమయంగా ఆసాంతం ఆస్వాదిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# అన్నమయ్య జిల్లాలో దారుణం.. రెచ్చిపోయిన ప్రేమోన్మాది

**అన్నమయ్య జిల్లా :** ప్రేమికుల దినోత్సవం రోజున దారుణం జరిగింది. తన ప్రేమను అంగీకరించలేదని పగబట్టిన దుర్మార్గుడు.. యువతిపై కత్తితో దాడి చేసి యాసిడ్ పోశాడు. ఏపీలో అన్నమయ్య జిల్లాలో చోటుచే సుకుంటున్న ఈ సంఘటన సంచలనంగా మారింది. బాధితురాలికి ఈ మధ్యనే పెళ్లి కుదిరింది. మరో నెల రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆమె చావుతో ఆస్పత్రిలో పోరాడటం కలిచివేస్తోంది.అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలం ప్యారంపల్లికి చెందిన యువతి మదనపల్లెలో డిగ్రీ చదువుకుంది. చదువు పూర్తయ్యాక ఖాళీగా ఉండక, మదనపల్లెలోనే బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతోంది. ఈ నెల 7న ఆమెకు వివాహం నిశ్చయమైంది. ఏప్రిల్ లో పెళ్లి చేసేందుకు ముహూర్తాలు కూడా తీశారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆటో బైక్ డికొని ఇద్దరు మృతి



**చేగుంట ఫిబ్రవరి 14 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని కర్ణాల్ పల్లి గ్రామ శివారులో ఆటో డికొని ఇద్దరు మృ తి జరిగిన సంఘటన చేగుంట లో జరిగిం ది, వివరాలకు వెళితే మక్క రాజుపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్పీఎస్ గా పని చేస్తున్నటువంటి జైత్రం తాండకు చెందిన మాలోత్ రమేష్ (39,)చందాయి పేట్ గ్రామానికి చేందిన ఎర్ర శ్రీనివాస్ (42) వీరు మక్కారాజ్ పేట్ నుండి చేగుంట కు వస్తుండగా కర్నాల పల్లి శివారులో యాక్సి డెంట్ బైక్ ను ఆటో డి కొట్టడంతో మాలోత్ రమేష్ అక్కడికక్కడే చనిపోయారు, ఎర్ర శ్రీనివాస్ ను అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించగా మార్గమధ్యంలో చనిపోయారని చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు, శవాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పరితలించారు.

# సింగరేణి బొగ్గు కాలుష్యం నుండి కాపాడమంటూ హైవే పై కిష్టారం వాసుల ధర్నా





**సత్తుపల్లి ఫిబ్రవరి 14 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు అర్ధ నగ్నంగా బైఠాయించి ఆందోళన చేపట్టారు.గ్రామానికి సమీపంలో ఉన్న సింగరేణి బొగ్గు లోడింగ్ కు సంబంధించిన సైలో బంకర్ ను అక్కడి నుంచి తీసివేయాలని సుమారు ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీనిలో భాగంగా నేడు జాతీయ రహదారిపై చిన్నపిల్లలతో కలిసి బైఠాయించి ఆందోళన చేపట్టారు. బొగ్గు లోడింగ్ సమయం లో సైలో బంకర్ నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారని,ఎంతోమంది అనారోగ్యం బారినపడి మంచాన పడ్డారని వాపోయారు.కాలుష్యం రావటం లేదంటే ఊరుకోమని, బంకర్ ను తొలగిద్దాం ప్రాణాలను కాపాడు కుందాం అంటూ ప్లే కార్డ్స్ పట్టుకుని నిరసన చేపట్టారు.కొందరు యువకులు వంటి పై కాలుష్యం నుండి సేవ్ మీ అంటూ రంగులు వేసుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు. గ్రామస్తుల నిరసనతో జాతీయ రహదారిపై ఇరువైపుల భారీగా వాహనాలు నిలిచి పోయాయి. పోలీస్‌లు చేరుకుని రోడ్‌పై బైఠాయించిన గ్రామస్తులతో మాట్లాడి ఆందోళనను విరపింపచేశారు.

# బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు: వైరా ఏసీపీ



**ఖమ్మం జిల్లా :** ఏసీబీ కార్యాలయం ఖమ్మం బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.నాగుల వంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈ విషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగు తుందని అన్నారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న చేర్యాల సి ఐ ఎల్ శ్రీను



**చేర్యాల :** చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద దానంపల్లి గ్రామానికి చెందిన బండి కనకయ్య ఈరోజు తన పని నిమిత్తం చేర్యాలకి రాగా పోలీస్ స్టేషన్ ఎదురుగా రెండు బైక్ లు ఢీకొనడంతో కనుకయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి ఇది గమనించిన చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆటోను ఆపి అందులో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు సీఐ చూపిన చొరవను చూసి అటుగా వెళుతున్న పలువురు అభినందించారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 14 :** గిరిజన ఆరాధ దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు చేగుంట పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ పి లక్ష్మి నాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి,గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్డ్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బద్య నాయక్, ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్ర సింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్ , సుభాష్ నాయక్,శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వేమన శతక పద్య గళార్చన

**సత్తుపల్లి ఫిబ్రవరి 14 :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన ముందస్తు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామ కృష్ణ, బి.మధుసూదన రాజు ,పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. పద్య గళార్చన వివరాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు.తెలుగు ప్రజలకు విలువైన కానుకగా శతకాన్ని రచించిన ప్రజాకవి వేమనకు,ఆ శతకాన్ని సమాజం గుర్తించేలా వెలుగులోకి తెచ్చిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ లకు నివాళి ఘటిస్తూ శతక పద్య గళార్చన విద్యార్థులచే నిర్వహింప చేస్తున్నట్లు వారు తెలిపారు. షుమారు 200 మంది విద్యార్థులు



వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరూ ఒకేసారి సామూహిక పద్య పఠనం చేస్తారని వివరించారు. ఈ నెల 17న పద్య గళార్చన ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభమవు తుందని తెలిపారు.గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్య నారాయణ రాజు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆషా స్వచ్ఛంద సంస్థ,లైవ్ స్వచ్ఛంద సేవాసంస్థ,సృజనసాహితీ సమాఖ్య,మండల విద్యాశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,చల్లగుళ్ళ నరసింహారావు, కమాల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థుల నేడు ఉపాధ్యాయులైన వేల నేటి బాలలే రేపటి పౌరులు మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య**

**చేర్యాల :** సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట హైస్కూల్లో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు చక్కగా బోధించారు. పాఠశాల ఇన్చార్జి తాటికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇంచార్జ్ తాటికొండ వెంకటేశ్వర్లు




మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని ఇది వారి భవిష్యత్తుకు ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలో ఒదిగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు టి కిషన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టిన పసిపిల్లలకు పోషక ఆహారంపై అవగాహన సదస్సు..

**ఏర్పేడు మండలం:** పోషణా భీ -పడాయి భీ కార్యక్రమం పైన ఈరోజు ఏర్పేడు మండలంలోని పాపా నాయుడుపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పాపా నాయుడుపేట క్లస్టర్ కు సంబంధించి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి పిల్లల పోషణ మరియు ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి పిల్లలు పుట్టినప్పటినుంచి వారిలో పోషక లోపాలను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేదానిపై సిడిపిఓ క్రిష్ణ మంజరి వివరించడం జరిగింది ప్రతి ఒక్కరూ పిల్లలు ఎదుగుదలను గుర్తించి వారిలో వారికి పోషకాలతో కూడిన ఆహారం అందించే విధంగా అంగన్వాడి సెంటర్ నందు మరియు పిల్లల తల్లులకు పౌష్టిక ఆహారం గురించి అవగాహన కలిగించి అందరూ పిల్లలు ఆరోగ్యంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మీ అందరి మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా ప్రగతి సంస్థ పాపా నాయుడుపేట





క్లస్టర్ కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం రోజున చుట్టుపక్కల గ్రామాల నుండి బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉంది కావున ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి బాల్య వివాహాలను జరగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని దీని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలియ జేయడం అయినది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ప్రగతి సిబ్బంది సుమలత మరియు ఏర్పేడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

**సూర్యాపేట జిల్లా :** సూర్యాపేట టౌన్ పిఎస్ పరిధి.ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేర కు అదనపు ఎస్పి నాగేశ్వరరావు సూచనలతో సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ పట్టణంలోని ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీమ్స్ మహిళ ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తు న్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,లి ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపిలి వివరాలు ఇతరులకు తెలప వద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.లి సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేలి వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి




సమాచారం ఇవ్వండి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంనందు ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, షీ టీమ్స్ ఎఎస్సై సాలయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, మరియు ఉపాధ్యాయునిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ విన్నర్‌కు డబ్బే డబ్బు దెబ్బకు లైఫ్ సెటిల్: ఐపీఎల్ కూడా బలాదూర్


ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం పాకిస్తాన్‌ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది.గ్రూప్స్ ఇవే..భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే.
భారీ మార్పులు చేర్పులు..ఇప్పుడీ జట్టులో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వైదొలిగాడు. వెన్ను నొప్పి కారణంగా ఈ ప్రిస్టేజియస్



ట్రోఫీ నుంచి తప్పుకోవాల్సొచ్చిందతనికి. ఈ విషయాన్ని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. వంద శాతం ఫిట్‌నెస్‌తో లేదని పేర్కొంది. బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు లభించిందీ 15 మంది సభ్యులు గల టీమిండియా స్క్వాడ్‌లో.జైస్వాల్ కూడా..డాషింగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకొన్నాడు. రిజర్వ్ ప్లేయర్‌గా మాత్రమే జట్టులో ఉంటాడు.

ఇప్పటికే మహ్మద్ సిరాజ్, శివందుబే నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. ఇప్పుడు తాజాగా వారితో జత కట్టాడు యశస్వి జైస్వాల్. గాయం గానీ, అనారోగ్యానికి గానీ గురికాకపోయినప్పటికీ- దుబాయ్ పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని బౌలర్‌ను తీసుకోవడమే దీనికి కారణం.ప్రైజ్ మనీ ఇదే..తాజాగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ విన్నర్‌కు అందించే ప్రైజ్ మనీ వివరాలను వెల్లడించింది ఐసీసీ. విజేత, రన్నరప్, సెమీ ఫైనలిస్టులు, గ్రూప్ మ్యాచ్ విజేతలు, 5, 6, 7, 8 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇవ్వదలించిన ప్రైజ్ మనీ వివరాలతో కూడిన పూర్తి జాబితాను కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. 5, 6 స్థానాలు, 7,8 స్థానాల్లో నిలిచిన జట్లకు వేర్వేరుగా ప్రైజ్ మనీ ఉంటుంది.విజేతకు 2.24 మిలియన్ డాలర్లు..విజేతకు 2.24 మిలియన్ డాలర్ల ప్రైజ్ మనీ లభిస్తుంది.
రన్నరప్‌గా నిలిచిన టీమ్ 1.12 మిలియన్ డాలర్లు బహుమతి అందుకుంటుంది. సెమీ ఫైనలిస్టులు- 560,000, గ్రూప్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు- 34,000, పాయింట్ల పట్టికలో 5, 6 స్థానాల్లో నిలిచిన జట్టు- 350,000, 7, 8 స్థానాల్లో నిలిచిన జట్టు- 140,000 డాలర్ల నగదు బహుమతిని అందజేస్తుంది ఐసీసీ. పార్టిసిపేషన్ ఫీగా ఒక్కో జట్టుకు చెల్లిస్తుంది.

# 'నో ఫ్యామిలీ'బీసీసీఐ టెన్ కమాండ్ మెంట్స్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే





బీసీసీఐ న్యూ రూల్స్ లో ప్రధానమైనది ఫ్యామిలీకి నో ఛాన్స్. అంటే విదేశీ పర్యటనల సందర్భంగా కుటుంబాలను దూరంగా ఉంచడం.స్వదేశంలో దారుణ పరాజయాలు.. విదేశాల్లోనూ కీలక మ్యాచ్ ల్లో ఓటములు.. స్టార్ ఆటగాళ్ల వైఫల్యాలు..

జట్టులో విభేదాలు.. అనూహ్య రిటైర్మెంట్లు.. ఇవీ ఇటీవలి కాలంలో టీమ్ ఇండియా గురించి చర్చల్లో నిలిచిన అంశాలు.. దీంతో నేరుగా రంగంలోకి దిగిన భారత క్రికెట్ కంట్రోలో బోర్డు (బీసీసీఐ) కఠిన ఆదేశాలు జారీచేసింది. అందరూ దేశవాళీల్లో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. ఈ మేరకు టెన్ కమాండ్ మెంట్స్ ను తీసుకొచ్చింది.బీసీసీఐ న్యూ రూల్స్ లో ప్రధానమైనది ఫ్యామిలీకి నో ఛాన్స్. అంటే విదేశీ పర్యటనల సందర్భంగా కుటుంబాలను దూరంగా ఉంచడం. అయితే దీనిని ఎప్పటినుంచి చేపడతారనే దానిపై స్పష్టత రాలేదు. తాజాగా తెలిసినదాని ప్రకారం చాంపియన్స్ ట్రోఫీ నుంచే అమల్లోకి తెస్తారట. ఈ ట్రోఫీకి కూడా స్టార్ క్రికెటర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతించలేదు. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ మొదలుకానుండడం.. పైగా వ్యవధి మూడు వారాలే కావడంతో ఈ నిర్ణయం తీసుకుందట.బీసీసీఐ పది ఆదేశాల్లో నెల రోజుల పర్యటన ఉంటే.. అందులో ఒక వారం కుటుంబాలతో ఉండేందుకు వీలుండేది. కానీ, చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19-మార్చి 9 మధ్యన జరగుంది. దీంతో ఎవరికీ మినహాయింపు ఇవ్వొద్దని బీసీసీఐ నిర్ణయించింది. అప్పటికీ ఫ్యామిలీకి పర్మిషన్ ఇవ్వాలని ఓ సీనియర్ క్రికెటర్ కోరినా బీసీసీఐ ఒప్పుకోలేదట.జట్టు బస చేసే హొటల్ లో కాకుండా సహచరులతో కలిసి రూమ్ షేర్, జట్టు ప్రయాణించే బస్సులోనే అందరూ వెళ్లాలనడం, ద్వారా సంబంధాలు మెరుగ్గా ఉంటాయని బీసీసీఐ భావిస్తోంది. వ్యక్తిగత సిబ్బందికీ ఇదే వర్తించనుంది. బోర్డు తరఫున ఆటగాళ్ల డైట్ కోసం ప్రత్యేకంగా చెఫ్ లను కేటాయించనుంది.ఇంగ్లండ్ తో సిరీస్ లలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యక్తిగత కార్యదర్శిని టీమ్ ఉన్నహొటల్‌లో ఉండేందుకు బీసీసీఐ అనుమతించలేదు. చాంపియన్స్ ట్రోఫీకీ దీనిని పాటించనున్నారు.

# నేడే ఉమెన్స్ ఐపీఎల్ ప్రారంభం.. ఫస్ట్ మ్యాచ్ ఎవరు గెలుస్తారంటే

ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఉత్కంఠ కలిగించే ఐపీఎల్ సీజన్ మళ్లీ రానే వచ్చింది. కానీ ఇది పురుషుల ఐపీఎల్ కాదు. మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ ఈ రోజు నుంచి ప్రారంభమవుతోంది. ఈరోజు రాత్రి 7:30 గంటలకు 2025 సీజన్ మొదలవుతుంది. మొదటి మ్యాచ్ గుజరాత్ జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ మధ్య గుజరాత్‌లోని వడోదర ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది.ఈసారి సీజన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2025 సీజన్‌లో మొదట గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు పోటీ పడతాయి. గుజరాత్ జెయింట్స్‌కు ఆష్లీ గార్డనర్ నాయకత్వం వహిస్తుండగా, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు స్మృతి మంధాన కెప్టెన్సీగా ఉన్నారు. రెండు జట్లూ సమర్థమైన ఆటగాళ్లతో సన్నద్ధంగా ఉన్నాయి. ఈ మ్యాచుల్లో భాగంగా ఆయా జట్లలో దేశంతోపాటు విదేశీ క్రీడాకారులు



కూడా ఉన్నారు. క్రికెట్ అభిమానులు ఈ మ్యాచులో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఉన్నారు.ప్రత్యక్ష ప్రసారం ఎక్కడఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా డిస్నీ హాట్‌స్టార్ ద్వారా చూడవచ్చు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. వడోదరలో జరగనున్న ఈ మ్యాచ్‌లో వాతావరణం బాగుంటుందని భావిస్తున్నారు. వర్షం పడే అవకాశం లేదు. కానీ రాత్రి సమయంలో స్వల్పంగా చలిగాలులు వీచే అవకాశం ఉంది.పిచ్ ఎలా ఉంది..ఈ క్రికెట్ స్టేడియం కోటంబి స్టేడియంగా ప్రసిద్ధి చెందింది. ఇది కొత్తగా నిర్మించబడిన మైదానం కాగా, వడోదర స్టేడియంలో ఉన్న పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్లకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి. గణాంకాల ప్రకారం మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం సులభం కానీ, రెండో ఇన్నింగ్స్‌లో ఛేజింగ్ చేయడం కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో ప్రతి జట్టు ఒకదానితో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. వడోదర స్టేడియంలో జట్లు సమానంగా పోటీపడతాయి.

## 'బెంగళూరు' సారథి రజత్ పటీదార్



**బెంగళూరు:** ఐపీఎల్ జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నూతన సారథిగా రజత్ పటీదార్ (31) నియమిత ుడయ్యాడు. గతేడాది జట్టుకు నాయకత్వం వహించిన ఫా డుప్లెసిని ఫ్రాంచైజీ వదిలేసుకోవడంతో ఈ సీజన్‌లో జట్టు పగ్గాలను ఎవరికి అప్పగిస్తారనేది సస్పెన్స్‌గా మారింది. మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ కట్టబెడ తారనే ఊహాగానాలు కూడా బలంగా వినిపించాయి. కానీ, గురువారం అనూహ్యంగా పటీదార్ పేరును ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రకటించింది. గత నవంబరులో బెంగళూరు అట్టిపెట్టుకున్న వారిలో రజత్ ఒకడు. దేశవాళీ టోర్నీలైన సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీల్లో మధ్యప్రదేశ్‌కు రజత్ నాయకత్వం వహించాడు. అతడు జట్టును నడిపించిన విధానాన్ని నిశితంగా గమనించామని కోచ్ ఆండీ ఫ్లవర్ చెప్పాడు. భారత జట్టు తరఫున రజత్ మూడు టెస్టులు, ఒక వన్డే ఆడాడు. కాగా, కొత్త కెప్టెన్‌కు కోహ్లీ శుభాకాంక్షలు చెప్పాడు. 'ఈ స్థానంలో ఉండడానికి తగిన అర్హత సాధించావు. మేమంతా నీ వెనుకే ఉంటాం. నువ్వు సారథిగా ఎదగడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామ'ని వీడియో సందేశంలో విరాట్ చెప్పాడు.
రాజస్థాన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులేరాజస్థాన్ రాయల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సాయిరాజ్ బహుతులే నియమితుడయ్యాడు. లెగ్ స్పిన్నర్ అయిన బహుతులే భారత్ తరఫున రెండు టెస్టులు, ఎనిమిది వన్డేలు ఆడాడు. ముంబై, బెంగాల్, కేరళ జట్లకు అతడు మెంటార్‌గానూ పని చేశాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలసి పనిచేయడానికి ఎంతో ఉత్సుకతతో ఉన్నట్టు బహుతులే చెప్పాడు.

## పంత్ ఆగాల్సిందే..వన్డేలలో జట్టు కీపర్ ఎవరో కోచ్ గౌతమ్ గంభీర్ తేల్చేశాడు



**న్యూఢిల్లీ:** వన్డేలలో జట్టు కీపర్ ఎవరో కోచ్ గౌతమ్ గంభీర్ తేల్చేశాడు. తద్వారా ఈ అంశంపై జరుగుతున్న చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో కీపర్ కేఎల్ రాహులేనని స్పష్టంచేశాడు. ఈనేపథ్యంలో వన్డేలలో కీపర్ స్థానం కోసం రిషభ్ పంత్ ఎదురు చూడక తప్పదని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీసలో రాహుల్ కీపర్‌గా వ్యవహరించాడు. ఇక..బుధవారంనాటి ఆఖరి వన్డేలో ఐదో నెంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్ 29 బంతుల్లో 40 పరుగులు చేసి బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు.
'ప్రస్తుతానికైతే వన్డేలలో మా నెం.1 కీపర్ రాహులే. ఈమేరకు అతడు తన సమర్థతను నిరూపించుకున్నాడు కూడా. జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లున్నారు. కానీ టీమ్‌లో ఇప్పుడున్న నాణ్యమైన ఆటగాళ్ల రీత్యా చూస్తే ఇద్దరు కీపర్లను ఆడించలేం.తనకు అవకాశం లభించినప్పుడు సత్తా చాటేందుకు పంత్ సిద్ధంగా ఉండాలి' అని గంభీర్ అన్నాడు. 2022 డిసెంబరులో ఘోర రోడ్డు ప్రమాదంలో పంత్ గాయపడిన సంగతి తెలిసిందే. దాంతో 2023 వన్డే ప్రపంచ కప్‌లో 32 ఏళ్ల రాహుల్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

## టాటా గ్రూప్ ఛైర్మన్‌కు అరుదైన గౌరవం.. నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటన్..



టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. గౌరవనీయ కింగ్ చార్లెస్‌కు కృతజ్ఞతలు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు.లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

## ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు.. కష్టపడకుండానే నెలకు రూ.70 వేలు..



జాబ్ కోసం కంపెనీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి అలసిపోయారా ? ఇంట్లోనే ఉంటూ స్వయం ఉపాధి పొందే మార్గాలేంటి అని ఆలోచిస్తున్నారా? లేకపోతే ఉద్యోగం వదిలి బిజినెస్ స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారా? ఐతే ఈ ఐడియా మీకోసమే.. చదువుతో పనిలేకుండా ఎలాంటి వారైనా ఈ బిజినెస్ చేయవచ్చు. జస్ట్ ఒకే ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు. నష్టపోతామనే చింతే లేదు. ఏ కష్టమూ చేయకుండా దర్జాగా ఇంట్లో కూర్చునే ప్రతి నెలా రూ.70లు సంపాదించవచ్చు.

# మహిళల ధనాధన్‌కు వేళాయె..

వడోదర: ఐపీఎల్ తరహాలోనే అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)కు రంగం సిద్ధమైంది. శుక్రవారం నుంచి మార్చి 15 వరకు ఈ మూడో సీజన్ జరుగనుంది. 2023లో తొలిసారి ఆరంభమైన డబ్ల్యూపీఎల్ గత రెండు అంచెల్లో రెండు వేదికలకే పరిమితమైంది. కానీ ఈసారి బెంగళూరు, ముంబైలకు తోడుగా వడోదర, లఖ్‌నవూ కూడా చేరాయి. ఈ నాలుగు పట్టణాల్లో మొత్తంగా 22 మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముంబైలో ఉంటుంది. ఇక నేటి ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. దేశవాళీ క్రికెటర్ల



ప్రతిభను వెలికితీసేందుకు ఆరంభించిన ఈ లీగ్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు యువ ప్లేయర్లు సిద్ధమవుతున్నారు. విశేషంగా రాణించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మెరిసేందుకు ఈ వేదిక వారికి చక్కటి అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ లీగ్ ద్వారానే శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్ జాతీయ జట్టులో చోటు దక్కించుకోగలిగారు. అలాగే విదేశీ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోనుండడం కూడా వారికి కలిసివచ్చే అంశం. అయితే స్టార్ ప్లేయర్లు అలీసా హీలీ, సోఫీ మోలినెక్స్, కేట్ క్రాస్ గాయాలతో తాజా సీజన్‌కు దూరమయ్యారు. ఇదిలావుండగా చాలామంది వర్ధమాన ప్లేయర్లు ఈ లీగ్‌లో ఆడుతున్నారని, భారత కెప్టెన్ హోదాలో వారి ప్రదర్శన చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్టు హర్మన్‌ప్రీత్ తెలిపి ంది. ఇక ఫామ్ కోల్పోయి జట్టులో స్థానం గల్లంతయిన షఫాలీ వర్మకు ఈ లీగ్ కీలకం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్‌గా తను చెలరేగితే తిరిగి జాతీయ జట్టులో బెర్త్ దక్కించుకోవచ్చు. మరోవైపు మంధాన నేతృత్వంలోని ఆర్‌సీబీకి ఈసారి టైటిల్ సులువేమీ కాదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తండ్రీ, కొడుకు కలిసి నటించిన 'బ్రహ్మా ఆనందం' మెప్పించిందా..



టాలీవుడ్‌కి కామెడీ కింగ్ బ్రహ్మానందం దాదాపు నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై తనదైన శైలి నటనతో ఆకట్టుకున్న ఆయన ఈమధ్యన సినిమాలు చేయడం తగ్గించారు. చాలా సెలెక్టివ్‌గా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తున్నారు. అలా చేసిన చిత్రమ్మే 'బ్రహ్మా ఆనందం'. బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ కలిసి నటించడం, ట్రైలర్లు, టీజర్లు ఆకట్టుకోవడంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిరంజీవి అతిథిగా వచ్చి సినిమా గురించి మాట్లాడటంతో మరింత హైప్ పెరిగింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఏ మేరకు మెప్పించింది? రాజా గౌతమ్‌కు హీరోగా కమ్‌బ్యాక్ ఇచ్చిందా? అన్నది చూద్దాం.

కథ:బ్రహ్మానందం(రాజా గౌతమ్) ఓ థియేటర్ ఆర్టిస్ట్. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోతాడు. తాత మూర్తి (బ్రహ్మానందం), కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా దగ్గర లేకపోవడంతో నాకు నేనే అన్నట్లు స్వార్థంగా బతుకుతుంటాడు. ఎప్పటికైనా పెద్ద నటుడు కావాలన్నది తన కోరిక. దాని కోసం థియేటర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నాల్లో ఉండగా తన గురువు తనికెళ్ల భరణి సాయంతో ఢిల్లీలో జరుగుతున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వ్రేస అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. అయితే ఇందులో పాల్గొనాలంటే స్పాన్సర్‌షిప్‌గా రూ.6 లక్షలు ఇవ్వాలని ఈవెంట్ ఆర్గనైజర్ డిమాండ్ చేస్తారు. స్నేహితుడు గిరి (వెన్నెల కిశోర్)పై ఆధారపడి బతికే అతనికి ఆరు లక్షలు పుట్టడం కష్టం అవుతుంది. సరిగ్గా అప్పుడే వృద్ధాశ్రమంలో ఉండే తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) తన పేరు మీద ఊర్లో కొంత భూమి ఉందని, తాను చెప్పినట్లు చేస్తే అది తనకు ఇస్తానని ఊరికి తీసుకెళ్తాడు. అక్కడికి వెళ్లాక ఏం జరిగింది? తాను చెప్పినట్లుగా పెట్టాడు.

# శంభాజీ జీవిత కథ 'ఛావా' ఎలా ఉందంటే

పీరియడ్ మూవీస్ అంటే చాలు పాత చిత్రాలలో తమకు నచ్చిన కాస్ట్యూమ్ డ్రామాస్ ను ఎంపిక చేసుకొని, వాటి బాటలోనే పయనించాలని ప్రయత్నిస్తున్నారు మన దర్శకనిర్మాతలు. ఆ కోవకు చెందిన చిత్రమే 'వేలంటైన్స్ డే' కానుకగా విడుదలైన బాలీవుడ్ పీరియడ్ మూవీ 'ఛావా' ఈ సినిమాను చూస్తే గతంలో మనం చూసిన పలు పీరియడ్ మూవీస్ గుర్తుకు రాకమానదు. మరాఠా యోధులకు అత్యంత పూజనీయుడు ఛత్రపతి శివాజీ. ఆయన తనయుడు ఛత్రపతి శంభాజీ గాథతో 'ఛావా' చిత్రం తెరకెక్కింది. 'ఛావా' అంటే సింహం బిడ్డ అని అర్థం! శివాజీ సింహం అని మరాఠాలు భావిస్తారు. అందువల్ల శంభాజీని 'ఛావా' అని పిలిచేవారట. 'లుకా చుప్పీ'తో దర్శకునిగా మంచి మార్కులు సంపాదించుకున్న లక్ష్మణ్ ఉటేకర్ తన 'జర హట్కే జర బచ్కే' హీరో విక్కీ కౌశల్ తో తెరకెక్కించిన చిత్రం 'ఛావా'. రష్మిక మందన్న నాయికగా నటించడం విశేషం! గత సంవత్సరం 'స్త్రీ-2' బ్లాక్ బస్టర్ హిట్ పట్టేసిన దినేశ్ విజాన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. పబ్లిసిటీ లో 'స్త్రీ-2' మేకర్స్ నుండి వస్తోన్న సినిమా అంటూ టముకు వేశారు. బాలీవుడ్ హీరో అజయ్ దేవగణ్ వ్యాఖ్యానంతో 'ఛావా' కథసాగుతుంది.

ఛత్రపతి శివాజీ అనంతరం ఆయన తనయుడు శంభాజీ అధికారం చేపట్టడం, ఆ తరువాత పలు యుద్ధాలు చేసి హిందూ సామ్రాజ్య విస్తరణకు పూనుకోవడం అన్నవి చరిత్ర చెబుతున్న అంశాలే. వాటినే ఆధారం చేసుకొని 'ఛావా' కూడా



తెరకెక్కింది. మొఘల్ సామ్రాజ్యాధినేతలకు ఛత్రపతి శివాజీ వెన్నులో చలి పుట్టించాడని అందరికీ తెలుసు. అతని మరణానంతరం మరాఠా రాజ్యాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవాలని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆశిస్తాడు. తనకున్న పరిధిలోనే శంభాజీ మొఘల్ సేనలను తరిమికొట్టడమే కాదు చుట్టూ కూడా మొఘల్ వ్యతిరేక రాజ్యాన్ని విస్తరిస్తూ పోతాడు. ఔరంగజేబు శంభాజీకి ఓ ప్రతిపాదన పంపుతాడు. ఇస్లామ్ స్వీకరించి, తన సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తే యథేచ్ఛగా మరాఠా రాజ్యాన్ని శంభాజీ ఏలుకోవచ్చునన్నదే ఆ ప్రతిపాదన. అందుకు శంభాజీ ప్రతిగా ఔరంగజేబ్ కూతురును తనకిచ్చి పెళ్ళి చేస్తే అప్పుడు ప్రతిపాదనను అంగీకరిస్తానని సమాధానమిస్తాడు. దాంతో పోరాటం తప్పదు. చివరకు శంభాజీ పంతం ఏమైంది? ఔరంగజేబ్ ఏం చేశాడు? అన్న అంశాలతో కథ సాగుతుంది.

విశ్లేషణ:శివాజీ తనయుడు శంభాజీ జీవితంపై విభిన్న కోణాల్లో కథ వినిపిస్తుంది. అయితే శివాజీ సావంత్ రాసిన 'ఛావా' ఆధారంగానే ఈ సినిమా తెరకెక్కింది. దానికి కొన్ని మార్పులూ చేర్పులూ జరిగాయి. రిషి విర్మానీ, ఓంకార్ మహాజన్ తో కలసి దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ స్క్రీన్ ప్లే రూపొందించారు. కథ నడచిన పంథా చూస్తే ఆ మధ్య వచ్చిన పీరియడ్ మూవీ 'పద్మావత్', అంతకు ముందు వచ్చిన 'జోధా అక్బర్' వంటి సినిమాలు గుర్తుకు రాకమానవు. ఇక క్లయిమాక్స్ లో మొఘల్ రాజకుమారి నిస్సా బేగమ్ సన్నివేశాలు చూస్తే మెల్ గిబ్సన్ తెరకెక్కించిన 'ద ప్యాషన్ ఆఫ్ క్రైస్ట్' పతాక సన్నివేశాలూ స్ఫురిస్తాయి. ఈ సినిమాకు ఎ.ఆర్.రహమాన్ బాణీలు ప్రాణం పోశాయనే చెప్పాలి. రిషీ విర్మానీ, ఇర్షాద్ కామిల్ కలసి రాసిన సంభాషణలు 'అనార్కలి, మొఘల్ ఏ ఆజమ్' సినిమా ఫక్కీని గుర్తు చేస్తాయి. నటీనటుల్లో విక్కీ కౌశల్ అందరికన్నా మంచి మార్కులు పోగేసుకుంటాడు. మిగిలినవారు కూడా తమకు లభించిన పాత్రలకు న్యాయం చేయడానికి తపించారు. మొఘల్ రాకుమారి పాత్రలో డయానా పింటీ నటన ఆకట్టుకుంటుంది. రాణి పాత్రలో రశ్మిక తనదైన బాణీ పలికించింది. ఔరంగజేబ్ పాత్రలో అక్షయ్ పడుతుంది.

# విశ్వక్ సేన్ 'లైలా' ఎలా ఉందంటే..



గత యేడాది విశ్వక్ సేన్ నటించిన మూడు సినిమాలు విడుదలయ్యాయి. మూడూ భిన్నమైన నేపథ్యం కలిగిన సినిమాలే! 'గామి' విడుదల ఆలస్యమైనా... ఆ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అతనిలోని మాస్ కోణాన్ని మరోసారి బయటపెట్టింది. మూడో చిత్రంగా 'మెకానిక్ రాకీ' వచ్చింది. చిత్రం ఏమిటంటే... ఈ మూడు సినిమాలు కమర్షియల్ గా పెద్దంత విజయాన్ని సాధించలేదు. ఈ నేపథ్యంలో విశ్వక్ సేన్ నటించిన 'లైలా మూవీ వేలెంటైన్స్ డే కానుకగా విడుదలైంది. మరి మాస్ కా దాస్ అమ్మాయి వేషం వేసిన ఈ సినిమాను జనాలు ఆదరించారో లేదో తెలుసుకుందాం.సోనూ (విశ్వక్ సేన్) ఓల్డ్ సిటీలో బ్యూటీ పార్లర్ నడుపుతూ ఉంటాడు. ఆ చుట్టుపక్కల ఉండే లేడీస్ అంతా అక్కడికే వస్తుంటారు. వాళ్ళందరికీ అవసరం అయితే తనవంతుగా చేస్తుంటాడు సోనూ. ఒకసారి అటుగా వచ్చిన జెన్నీ (ఆకాంక్ష శర్మ)ని చూసి... తొలిచూపు ప్రేమలో పడతాడు. అదే ఏరియాలో ఉండే ఎస్.ఐ. శంకర్ (పృథ్వీ)కి, కబేళాను నిర్వహించే రుస్తుం (అభిమాన్యు సింగ్)కు ఊహించని విధంగా సోనూ శత్రువు అయిపోతాడు. ఇది చాలదన్నట్టుగా అతను చేసిన ఓ మంచి పని చివరకు అతన్ని అరెస్ట్ చేసేందుకు కారణం అవుతుంది. తల్లి చివరి జ్ఞాపకంగా మొదలెట్టిన బ్యూటీ పార్లర్ ను రుస్తుం అనుచరులు ధ్వంసం చేస్తారు. మరోవైపు ఎస్.ఐ. శంకర్ తప్పుడు కేసులో సోనూ ను అరెస్ట్ చేయడానికి తిరుగుతుంటాడు. ఈ టైమ్ లో గత్యంతరం లేక సోనూ... లైలా గా వేషం మార్చుకుని తిరిగి రంగంలోకి దిగుతాడు. సోనూ కోసం వేట మొదలెట్టిన శంకర్, రుస్తుం.. ఇద్దరూ లైలాను చూసి మోహిస్తుంటారు. వారితో ఉన్న వైరానికి సోనూ ఎలా ఫుల్ స్టాప్ పెట్టాడు? తన మీద పెట్టిన తప్పుడు కేసుల నుండి ఎలా తప్పించుకున్నాడు? అనేది మిగతా కథ.మన హీరోలు చాలామంది సరదాగా కొన్ని సినిమాల్లో అమ్మాయిల గెటప్స్ లో కనిపించారు. కొందరు స్టార్ హీరోలు కథానుగుణంగా లేడీ గెటప్స్ లో కనిపించి ప్రేక్షకులను, ఫ్యాన్స్ ను మెప్పించారు. ఇక నరేశ్ 'చిత్రం భళారే విచిత్రం' సినిమాలో లేడీ గెటప్ తో ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని అందుకున్నాడు. కమల్ హాసన్ 'భామనే సత్యభామనే లో, రాజేంద్ర ప్రసాద్ 'మేడమ్'లోనూ ఎక్కువ శాతం లేడీ గెటప్ లోనే కనిపించారు. విశ్వక్ సేన్ 'లైలా' సినిమా చూస్తే ఇవన్నీ కళ్ళ ముందు మెదులుతాయి. విశ్వక్ లేడీ గెటప్ వేయడం అనేది తప్ప మరో కొత్త పాయింట్ ఏదీ ఇందులో లేదు. హీరోలు తమ మీద అభాండాలు పడినప్పుడు మారువేషంలో, జనాలకు కనిపించకుండానో తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటారు. అలా కాకుండా హీరోకి లేడీ గెటప్ వేసి... ఆ పనిని ఇందులో దర్శకుడు చేశాడు. రాసుకున్న కథలో గానీ, తీసిన విధానంలో గానీ ఎలాంటి కొత్తదనం లేదు. పాటల బాణీలు, నేపథ్య సంగీతం చెప్పుకోదగ్గవి కాదు. ఇందులో టైటిల్ సాంగ్ ను విశ్వకే సేనే రాశాడు. పెంచలదాస్ రాసిన 'ఓహో రత్తమ్మా' పాట ఉన్న వాటిలో కాస్తంత బెటర్ సాంగ్. హీరో, హీరోయిన్ల ఇంట్రడక్షన్ సీన్స్, లవ్ సీన్స్, హీరో, విలన్ మధ్య వచ్చే సీన్స్... అన్నీ పరమ రొటీన్ గా ఉన్నాయి.

# పిచ్చివాడిలా ప్రేమిస్తున్నా.. నీ గుండె చప్పుడు అవుతాను..

బాలీవుడ్ అందాల తార జాక్వలైన్ ఫెర్నాండేజ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. వాలంటైన్స్ డేను పురస్కరించుకొని బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు.. జైలు శిక్ష అనుభవిస్తోన్న నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ ప్రేమలేఖ రాశాడు. మరో జన్మంటే ఆమె హృదయంగా పుట్టాలనుందని అన్నాడు. ఆమెకు ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నట్లు చెప్పాడు. "బేబీ.. హ్యాపీ వాలంటైన్స్ డే ఈ సంవత్సరం మనకు ఎంతో సానుకూలంగా, ప్రత్యేకమైన విషయాలతో ప్రారంభమైంది. జీవితాంతం ప్రేమికుల రోజును మనం సెలబ్రేట్ చేసుకోవడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాం.జాకీ.. నిజంగానే నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. ఈ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రియురాలివి. పిచ్చివాడిలా నిన్ను ప్రేమిస్తున్నా. వృత్తిపరమైన పనుల రీత్యా నువ్వు వివిధ దేశాలకు ప్రయాణిస్తుంటావు. అందుకే నీకు ఒక ప్రైవేట్



జెట్‌నుకానుకగా ఇస్తున్నా. నీ పేరులోని తొలి అక్షరాలు ఆ జెట్‌పై రాసి ఉంటాయి. అదే విధంగా నీ పుట్టిన రోజు తేదీతో రిజిస్ట్రేషన్ నంబర్ తీసుకున్నా. ఈ జెట్‌లో ఇకపై నీ ప్రయాణాలు సౌకర్యంగా జరుగుతాయి. నాకున్న కోరిక ఒక్కటే. నాకంటూ మరో జన్మ ఉంటే.. నీ హృదయంగా పుటాలని ఉంది. ఆవిధంగా నీ గుండె చప్పుడు అవుతా. నీలాంటి అందమైన, అద్భుతమైన మనిషిని ప్రియురాలిగా కలిగినందుకు ఈ భూమ్మీద నేను అదృష్టవంతుడిని" అని సుఖేశ్ రాసుకొచ్చాడు.సుఖేశ్ చంద్రశేఖర్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అదితి సింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఈ కేసులో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

# భాగ్యశ్రీ బోర్సేకు కీర్తి 'కాంత' కనకం




హిందీలో చేసిన రెండు సినిమాల కంటే... తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం 'మిస్టర్ బచ్చన్'భాగ్యశ్రీ బోర్సేసూపర్ క్రేజ్ వచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది కానీ ఒక వేళ హిట్ అయిఉంటే... అమ్మడు ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ అయిపోయి ఉండేది. అయినా... ఇప్పుడు కూడా భాగశ్రీ బోర్సే క్రేజ్ కు కొదవ లేదు. తొలి చిత్రం పరాజయం పాలైనా... భాగ్యశ్రీ చేసిన అందాల విందుకు ఫిదా అయిన దర్శక నిర్మాతలు కొన్ని అవకాశాలు ఇచ్చారు. నిజానికి 'మిస్టర్ బచ్చన్' పాటలను చూసి చాలామందికి భాగ్యశ్రీ బోర్సే మీద గురి కుదిరింది. తప్పకుండా శ్రీలీల తరహాలో ఆరేడు ఛాన్స్ లు వస్తాయని అనుకున్నారు. కానీ ఆమెకు కేవలం రెండే అవకాశాలు దక్కాయి. అయితే... అవి ప్రాధాన్యం ఉన్న సినిమాలు కావడం విశేషం. రామ్ పోతినేని సరసన అతని 22వ చిత్రంలో భాగ్యశ్రీ నాయికగా నటిస్తోంది. దీనిని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. అలానే పాన్ ఇండియా మూవీ 'కాంత'లోనూ భాగశ్రీ బోర్స్ హీరోయిన్ గా చేస్తోంది.సినిమాలో దుల్కన్ సల్మాన్ కథానాయకుడు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. దీనిని రానా దగ్గుబాటి దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ దీనిని నిర్మిస్తున్నారు. 1950 నాటి మద్రాస్ నేపథ్యంలో 'కాంత' సినిమా తెరకెక్కుతోంది. రామ్ మూవీలో మహాలక్ష్మిగా ట్రెడిషనల్ లుక్ లో కనిపించబోతున్న భాగ్యశ్రీ బోర్సే... 'కాంత'లో అంతకు మించిన సంప్రదాయ బద్ధమైన పాత్రను చేస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ రెండు సినిమాలు విడుదలైన మంచి ఆదరణ పొందితే... తెలుగులోనే కాదు దక్షిణాదిలోనూ భాగ్యశ్రీ బోర్సేను ఇక ఆపేవారు ఉండరు. రామ్ సినిమా మాట ఎలా ఉన్నా, 'కాంత' మూవీతో ఆమెకు కీర్తి, కనకం బాగానే దక్కుతాయనని టాలీవుడ్ టాక్. చూడాలి మరి అమ్మడి అదృష్టం ఎలా రాసి ఉందో

# అలా ఉంటే జీవిత భాగస్వామిని కోల్పోవాల్సి వస్తుంది : సమంత



దక్షిణాది బ్యూటీ సమంత గురించి పరిచయం అవసరంలేదు. ఆమె గురించి దేశంలోనే తెలియనివారు లేరు. ఎందుకంటే బాలీవుడ్ హీరోయిన్లను కూడా తోసిరాజని రెండు సంవత్సరాల నుంచి ఒక్క సినిమా చేయనప్పటికీ దేశంలోనే నెంబర్ వన్ హీరోయిన్ గా చెలామణి అవుతోంది. ఇటీవలే వచ్చిన సిటాడెల్ రీమేక్ వెబ్ సిరీస్ హనీబన్నీతో ఆకట్టుకుంది. వరుణ్ ధావన్ తో కలిసి యాక్షన్ సన్నివేశాల్లో నటించి ఓహో అనిపించింది. ప్రస్తుతం మాఇంటి బంగారం పేరుతో ఓ సినిమా, రక్త్ బ్రహ్మాండ్ పేరుతో ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత ఇటీవలి కాలం నుంచి ఎక్కువగా ముంబయిలోనే నివసిస్తోంది. హైదరాబాద్ రావడం తగ్గించేసింది. అందుకు తగినట్లుగానే ఆమెకు తెలుగులో అవకాశాలు రావడంలేదా? లేదంటే తానే ఒప్పుకోవడంలేదా? అనేది తెలియాల్సి ఉంది.అలా వెళ్లడం సాధారణమైన విషయం కాదునాగచైతన్యతో చేసింది.

# అజయ్ భూపతి చేతుల మీదుగా 'నా లవ్ స్టోరీ' ఫస్ట్ లుక్



మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్ల పై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న 'నా లవ్ స్టోరీ' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను 'ఆర్ఎక్స్ 100' దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. మోహిత్ పెద్దాడ కథానాయకుడు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం అజయ్ భూపతి మాట్లాడుతూ... ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ గారి దగ్గర అసిస్టెంట్స్ గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్ ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్ గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి నెల మొదటి వారం నుంచి ఈ చిత్రం తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలియచేసారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ.."ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్న నాకు డైరెక్టర్ వినయ్ గారి అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తానని... మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఉందని అన్నారు

# తీవ్ర విషాదంలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్..



ప్రముఖ నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనారోగ్యంతో ఆయన తండ్రి రవీంద్రన్ నరసింహన్ కన్నుమూశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా రాహుల్ ప్రకటించారు. ఈ మేరకు ఇన్ స్టాగ్రామ్ లో మూడు రోజుల క్రితం నాన్న చనిపోయారని తెలిపారు. మీరు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది.. ఆ బాధను మాటల్లో చెప్పలేను అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.అలానే ఈ సందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని రాహుల్ గుర్తు చేసుకున్నారు. నాన్న కష్టపడి పనిచేసేవారు, నిజాయితీపరులుగా మంచి జీవితాన్ని గడిపారని రాసుకొచ్చారు. మీరూ ఎప్పటికీ మా జ్ఞాపకాలలో సజీవంగా ఉంటారు.. ఎప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటాను అని తెలిపారు. చి.ల. సౌ సినిమాకు కథ రాస్తున్నప్పుడు ఓ లైన్ రాశాను. అది ఎప్పుడు నా మనసుకి దగ్గరగా అనిపిస్తుంది. నాన్న ఉన్నారు లే, చుస్కుంటారు అనే మాటకి విలువ నాన్నని కొల్పోయిన వాళ్ళకే మాత్రమే తెలుసు.. నాకు అది ఈరోజు అర్థమవుతుంది అంటూ ఎమోషనల్ అయ్యారు.ఇక ఈ క్రమంలోనే రాహుల్ సన్నిహితులు, పలువురు ప్రముఖులు సైతం అర్పిస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861